Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 254 విశాఖపట్నం, 25 జూలై 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జగన్ మద్యం కుంభకోణం పై సీఎం వివరణ



అమరావతి: "నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, సీఎం అయితే ఏం జరుగుతోందో గత ఐదేళ్లో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుంది" అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అవకతవకలపై అసెంబ్లీలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు.

ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగురాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగే పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు.

ప్రభుత్వంలోని

(మిగతా 2లో)

## ఏపీలో రైల్వే అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్




దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. లోక్‌సభలో ఏపీలో రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు కేశినేని చిన్ని, సీఎం రమేశ్ ప్రశ్నలు అడిగారు. ఆంధ్రప్రదేశ్ చాలా ముఖ్యమైన రాష్ట్రమని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. గతంతో పోల్చితే కేటాయింపులు పెంచామని వెల్లడించారు. 2023-24 ఏడాదికి ఏపీకి రూ. 8,406 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అమరావతిలో

(మిగతా 2లో)

## మంత్రులను మాయచేసేలా కొందరు అధికారుల తీరు.. పవన్ ఆగ్రహం



**అమరావతి:** మంత్రులను మాయచేసేలా కొందరు అధికారులు సమాచారం ఇస్తున్నారని అసెంబ్లీ లాబీలో చర్చ జరిగింది. దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మధ్య జరిగిన సంభాషణలో పలు విషయాలు చర్చకు వచ్చాయి. గత ప్రభుత్వానికి సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదంటూ అధికారులపై పవన్ కల్యాణ్, డోలా బాలవీరాంజయనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాసనసభ మూడోరోజు సమావేశాల్లో భాగంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారుల సరైన సమాచారం ఇవ్వలేదు. గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపు విషయంలో అధికారులు ఇచ్చిన సమాచారంపై పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాల్లేకుండా 'అవును.. కాదు.. ఉత్పన్నం కాదు' అనే రీతిలో అధికారులు సమాధానం ఇవ్వడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. పొడిపొడిగానే చెప్పాలనే నిబంధన ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అనుబంధ పత్రాల్లో కాకుండా సభ్యులకు ఇచ్చే సమాధానంలోనే వివరాలు ఉండేలా చూడాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు విషయంలో అధికారుల సమాధానంపై డోలా అసంతృప్తి వ్యక్తం చేశారు. అవకతవకలపై సరైన సమాచారం ఇవ్వలేదన్నారు. పూర్తిస్థాయిలో వివరాలు అందజేయాలని ఇవ్వాలని ఆదేశించారు.

## ఇంట్లో పిల్లలందరికీ తల్లికి వందనం



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ పథకంపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. తల్లికి వందనం పథకానికి విధివిధానాలను రూపొంది స్తున్నట్లు చెప్పారు. పైగా ఈ పథకం ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుందన్నారు.ఎన్డీయే

(మిగతా 2లో)

## నీట్‌పై చేసిన వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెబుతారా?: భాజపా



దిల్లీ: నీట్‌ను తిరిగి నిర్వహించాలనే అభ్యర్థనను తాజాగా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈనేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. దేశంలోని పరీక్షా విధానంపై రాహుల్ ప్రజల్లో అపనమ్మకాన్ని కలిగిస్తున్నారని భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ఇప్పటికైనా తను చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ రాహుల్ క్షమాపణలు చెబుతారా అని ఆయన ప్రశ్నించారు.

"దేశంలోని పరీక్షా విధానాల్లో మోసం జరుగుతుందంటూ ఇప్పటివరకు రాహుల్ ఆరోపిస్తూ వచ్చారు. ఇలా అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన దేశంలోని విద్యావ్యవస్థ పరువు తీయాలనుకుంటున్నారా?.. కాంగ్రెస్ హయాంలో ఎన్నో సార్లు పేపర్ లీకులు జరిగాయి. ఇప్పుడు ఎందుకు ఆయన ఇలా దేశాన్ని అవమానిస్తున్నారు? తను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెబుతారా? అంటూ

(మిగతా 2లో)

## ముందు లోయ.. వెనక గొయ్యి : 'టేబుల్ టాప్ రన్‌వే'.రహస్యం ఏమిటి ?



నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలో నేడు ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అవుతున్న ఓ విమానం హఠాత్తుగా కూలిపోయింది. ఈ దుర్ఘటనలో పైలట్ మినహా 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగింది టేబుల్ టాప్ రన్‌వేపై ఇలాంటి వాటిపై టేకాఫ్, ల్యాండింగ్ కఠిన సవాళ్లతో కూడుకున్నది. ఎయిర్‌పోర్టుల్లో జరిగే విమాన ప్రమాదాల్లో అత్యధికం ఇలాంటి రన్‌వేలపైనే చోటుచేసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

**ఏంటీ టేబుల్ టాప్ రన్‌వే..?**

ఎత్తైన ప్రదేశాల్లో ఉండే రన్‌వేలను టేబుల్ టాప్ రన్‌వేలు అంటారు. ఈ రన్‌వేలు చుట్టుపక్కల భూభాగం కంటే ఎత్తులో ఉంటాయి. వీటికి ఒకవైపు లేదా రెండు వైపులా లోయ మాదిరిగా ఉంటుంది. కానీ దూరం నుంచి చూస్తే రన్‌వే, పక్కనున్న భూభాగం సమాంతరంగానే ఉన్నట్లు భ్రమింపచేస్తాయి. ఇక్కడ టేకాఫ్, ల్యాండింగ్ చేసేటప్పుడు పైలట్ అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలి. ఏ చిన్న పొరబాటు జరిగినా విమానం ఓవర్‌షూట్ అయి పరిస్థితి చేదాటిపోయే ప్రమాదం ఉంటుంది. తాజాగా నేపాల్‌లో ప్రమాదానికి ఇదీ ఓ కారణమేనని తెలుస్తోంది.

**ఓవర్ షూట్ అంటే..**

విమానం టేకాఫ్/ల్యాండింగ్ అయ్యేప్పుడు అది రన్‌వేపై ఏ ప్రదేశం నుంచి ఏ ప్రదేశం మధ్యలో విమానం టైరు నేలను తాకాలో ముందుగానే నిర్ణయించి మార్కింగ్ చేసి ఉంటుంది. దానినే పైలట్లు అనుసరించాలి. అయితే, కొన్నిసార్లు వర్షం లేదా ఇతరత్రా కారణాలతో రన్‌వే సరిగా కన్పించకపోతే.. విమానం ఈ మార్కింగ్‌ను దాటి నేలను తాకుతుంది. దీనినే ఓవర్ షూట్ అంటారు. సాధారణ రన్‌వేలపై ఇలా జరిగినప్పుడు విమానం ఆగడానికి తగినంత అదనపు స్థలం ఉండాలి. కానీ, టేబుల్‌టాప్ రన్‌వేలపై ఓవర్ షూట్ జరిగితే మాత్రం విమానం నేరుగా లోయ వంటి ప్రదేశంలో పడిపోతుంది.

**భారత్‌లో ఇలాంటివి ఐదు..**

(మిగతా 2లో)

## ప్రధాన కార్యాలయ విభాగాలు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ లో అధికారులు, ఉద్యోగులు పరిశుభ్రమైన వాతావరణంలో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో అన్ని విభాగాలను, సెల్లార్ ఫ్లోర్ లో బ్యాటరీ కార్ పార్కింగ్ ఆవరణ, సౌకర్య, సచివాలయం కేంద్రం మొదలైన విభాగాలను, ఉన్నతాధికారుల గదులను అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ కలిగి పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్యాలయం కూడా పరిశుభ్రంగా ఉండేటట్లు మంచి వాతావరణం లో విధులు నిర్వహించాలన్నారు. అందరు అధికారుల గదులలో వాష్ రూమ్ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పలు విభాగాల్లో ఉద్యోగులతో మాట్లాడుతూ విధుల నిర్వహణకు అనుకూలంగా గాలి, వెలుతురు కలిగి ఉన్నదీ, లేనిదీ అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఉద్యోగులకు కల్పించిన మౌలిక సదుపాయాల్లో లోపాలు ఉంటే వెంటనే ఆఫీసు ఇంచార్జ్ కు తెలియపరచాలన్నారు. పలుచోట్ల ఉద్యోగులకు కల్పించిన మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేవని, వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రపరిచేటట్టు పర్యవేక్షణ చేపట్టాలని ఆఫీస్ ఇంచార్జ్ డిఈఈ వెంకటేశ్వరరావు ను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో ఆవరణలో నీడనిచ్చే మొక్కలను నాటాలని డిడిహెచ్ ఎం.దామోదర రావు ను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిచేయాలని, కార్యాలయంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యర్థాలను తొలగించి వినియోగానికి పనికిరాని వస్తువులను వేలం వేయాలని, కార్యాలయంలో పలుచోట్ల చీకటిని గమనించి విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయాలని, తదుపరి తన పర్యవేక్షణకు వచ్చేటప్పటికి అన్ని సమస్యలు పరిష్కరించి కార్యాలయాల్లోని అన్ని విభాగాలలో సమస్యలు లేకుండా అందంగా తీర్చిదిద్దాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణరాజును కమిషనర్

(మిగతా 2లో)

## మార్చి నాటికి 10వేల మందికి ఉపాధి కల్పన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వచ్చే ఏడాది మార్చి నాటికి 10వేల మందికి శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించే దిశగా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.సాయికృష్ణను ఆదేశించారు. 10 వేల ఉద్యోగాలలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ( ఆర్సేటిఐ ) ప్రోగ్రాం ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించగలరో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఆయన ఛాంబరులో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాబ్ మేళా నిర్వహించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు వచ్చే నెల 15వ తేదీ తరువాత ప్రతి నెల జాబ్ క్యాలండర్ ను విడుదల చేసేలా ప్రణాళికలు రచించాలన్నారు. జాబ్ క్యాలండర్ నందు తేదీ, సమయం, సంస్థలోని ఉద్యోగాల ఖాళీలు,అర్హతలు తదితర వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. జాబ్ క్యాలండర్ నందు విడుదల చేసిన పోస్టులన్నీ భర్తీ అయ్యేలా ముందుగానే అభ్యర్థుల దరఖాస్తులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇలా ప్రతి నెలా జాబ్ క్యాలండర్ ను విడుదల చేస్తూ, ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో ఖాళీ పోస్టుల గురించి ఆయా యాజమాన్యాలతో మాట్లాడి వారికి అవసరమైన సిబ్బంది, విద్యార్హతలు, పోస్టులు తదితర వివరాలు సేకరించి, అందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే విద్యార్హతలకు అనుగుణంగా వచ్చే ఉపాధి అవకాశాలపై అభ్యర్థులకు స్కిల్ గైడెన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. 10వ తరగతి తదుపరి విద్యార్థులకు కేరీర్ కు ఉపయోగపడేలా కేరీర్ గైడెన్స్ కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సీహెచ్.గణపతి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ఆర్.మురళీమోహన్, డీఆర్డీఏ పథక సంచాలకులు ఎం.ఎస్.శోభారాణి, ఎస్బీఐ ఆర్సేటిఐ డైరక్టర్ బి.విజయకుమార్,నాక్ అసిస్టెంట్ డైరక్టర్ ఎస్వీఎల్బీ రవికుమార్, ఎంఎస్ఎంఈ ట్రైనింగ్ సెంటర్ కన్సల్టెంట్ అడ్మిన్ హెచ్.కాలేబు,ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.సత్య పద్మ, బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఆర్.ప్రసాద్, సాంకేతిక విద్య శాఖ ప్రిన్సిపల్ డా. కె.నారాయణ రావు,ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వై.ఉమాశంకర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు జీతాలు పెరిగాయి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థ మరోసారి హాట్ టాపిక్ అయింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల అంశంపై తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో గత కొన్ని రోజులుగా ఈ ఇష్యూ చర్చనీయాంశంగా మారింది.ఈ పరిస్థితుల్లో వాలంటీర్ల సాయం తీసుకోకుండా.. ప్రభుత్వం పెన్షన్లను పంచిందని మనకు తెలుసు. లక్షా 20 వేల మంది సచివాలయ సిబ్బందే ఒక్కరోజులో మాగ్జిమం పెన్షన్లను పంపిణీ చేసేశారు. అందువల్ల వాలంటీర్లతో ఇక పనేముంది? వాళ్లను ప్రభుత్వం తొలగిస్తుంది.. అనే ప్రచారం జోరందుకుంది.

దీంతో వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుందా?.. లేదా? అనే అంశం జనాల్లో హాట్ టాపిక్ అయింది. ఈ నేపథ్యంలో తాజాగా ఏపీ మంత్రి వాలంటీర్ల వ్యవస్థపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఈ విషయం చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీరు వ్యవస్థ కొనసాగుతున్నట్లు ప్రకటించారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న వాలంటీర్లకు వేతనాలు పెంచే ప్రతిపాదనపై ప్రభుత్వం కసరత్తులు చేస్తోందని చెప్పారు. దీంతో వాలంటీర్ల వ్యవస్థపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు.. వాలంటీర్లను తొలగించేది లేదని క్లారిటీ ఇచ్చారు. తాజాగా ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామని, వారికి జీతాలు పెంచే ప్రతిపాదన కూడా ఉందని ప్రకటించడం

(మిగతా 2లో)

## రెండు రోజుల తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): చింతపల్లి మేజర్ పంచాయతీలోని చిన్నగడ్డ సచివాలయం-2లో ఈనెల 26, 27 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించే తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని సచివాలయ పరిధి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల జనసేన ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి(పండు) అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ లపై అవగాహన లేక అనేక మంది నిరక్షరాస్యులైన గిరిజనులు వివిధ ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని, మన్యంలోని పలు ప్రాంతాలలో అనేకమంది అవగాహన లేక ఆధార్ కార్డ్ అప్డేట్లు చేయించుకోలేదని, ఆధార్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం తప్పనిసరి కావడంతో అనేకమంది నిరుపేద గిరిజనులు ఫోన్లు, ఫోన్ నెంబర్ లేక అప్డేట్ చేసుకోలేకపోయారని, నేడు అలాంటి వారందరికీ ఆధార్ అప్డేట్ చేసుకునేందుకు సచివాలయంలో ప్రభుత్వం రెండు రోజులపాటు ఆధార్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ లలో తప్పొప్పులు, అప్డేట్, ఇతర ఆధార్ ఆధారిత సేవల కొరకు, వివిధ రకాల ప్రభుత్వ సేవల కొరకు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## ప్రజారోగ్య పరిరక్షణలో ఎన్.జి.ఓ.లు భాగస్వామ్యం కావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజారోగ్య పరిరక్షణకు ఎన్.జి.ఓ.లు సహకరించాలని, వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యల్లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, ఇతర సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లాలో పలు రకాల చర్యలు చేపడుతున్నామని, ఇప్పటికే అన్ని విభాగాల అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశామని కలెక్టర్ వారికి వివరించారు. జిల్లా యంత్రాంగం చేపట్టే చర్యల్లో జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని, అటు ప్రజలకు, ఇటు అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి తులసి వివిధ అంశాలపై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు పీపీటీ ఇచ్చారు. వ్యాధులు ప్రబలడానికి కారణాలు, నివారణ మార్గాలను ఆమె వివరించారు. పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు ఈ సందర్భంగా అందజేశారు. వారి తరపున చేపట్టబోయే చర్యలను కలెక్టర్ కు వివరించారు.

### వర్షాకాలంలో జుట్టు సంరక్షణ గైడ్: కొబ్బరి మరియు అలోవెరా మీ జుట్టును రుతుపవనాల నష్టం నుండి ఎలా కాపాడతాయి?




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వర్షాకాలం మండుతున్న వేడి నుండి ఒక రిఫ్రెష్ బ్రేక్ అందిస్తుంది, దీనితో చాలా మంది వర్షాకాలం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆహ్లాదకరమైన జల్లులు మరియు చల్లని గాలులు వేసవి తర్వాత స్వాగతించే ఉపశమనాన్ని అందిస్తాయి. అయినప్పటికీ, రుతుపవనాలు తేమను పెంచుతాయి మరియు వర్షపు నీటికి బహిర్గతం అవుడం వలన, ఇది మీ జుట్టును దెబ్బతీస్తుంది. గాలిలో అధిక తేమ వలన మీ జుట్టు చిట్లిపోవడం మరియు తెగిపోయే అవకాశం ఉంది.

ఈ సమయంలో, వర్షం వల్ల మీ జుట్టు మరింత దెబ్బతినకుండా కాపాడుకోవడానికి రెగ్యులర్ హెయిర్ కేర్ రొటీన్ను పాటించడం చాలా ముఖ్యం. చిట్లిపోవడాన్ని నియంత్రించడానికి మరియు మీ జుట్టు యొక్క సహజ పోషణను రక్షించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో క్రమశిక్షణతో కూడిన హెయిర్ ఆయిలింగ్ ఒకటి. అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీ నిర్దిష్ట జుట్టు సమస్యల కోసం సరైన పదార్థాలు ఉన్న దాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రయోజనాలను మిళితం చేసి, చిట్లిపోవటాన్ని నియంత్రించడం అలాగే మీ జుట్టును మృదువుగా చేయడంతో పాటు, వర్షాకాలంలో అత్యంత సాధారణ జుట్టు సమస్యలను కూడా ప్రభావవంతంగా పరిష్కరిస్తుంది.

అలోవెరా మరియు కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ఈ ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగాలి (నిరాకరణ- టెక్నికల్ స్టడీ ఆధారంగా) చొచ్చుకుపోతుంది, దానితో మీ జుట్టును మృదువుగా చేస్తుంది అలాగే జుట్టు చిట్లిపోవటాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలోవెరా వర్షాకాలంలో మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందింది. ఈ రెండింటిని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క అద్భుతమైన పోషణ మరియు అలోవెరా యొక్క కండిషనింగ్ ప్రయోజనాలు మృదువైన జుట్టును పొందడానికి మీకు సహాయపడతాయి,

# అంజలి శనివారం రహదారికి రాజకీయ గ్రహణం

● గ్రహణం వీడేదెప్పుడు... రహదారి పూర్తయ్యేదెప్పుడు ● 10 ఏళ్లలో నాలుగు సార్లు శంకుస్థాపనలు ● శంకుస్థాపనలకే పరిమితమవుతున్న అంజలి శనివారం రహదారి



చింతపల్లి. (విశాఖ సమాచారమ్): అంజలి శనివారం రహదారికి రాజకీయ గ్రహణం ఏమైనా పట్టుకుందా? ఆ గ్రహణం వీడేందుకు శాంతులేమైనా చేయించాలా? అను పలు సందేహాలు ఆ ప్రాంత వాసులలో వ్యక్తమవుతున్నాయి. ఈ రహదారి శంకుస్థాపన ఏ ముహూర్తాన చేశారో కానీ! అప్పుడు పట్టిన గ్రహణం నేటికీ వీడలేదు. అంతే గాక ఈ పదేళ్ల కాలంలో ఈ రహదారి నిర్మాణానికి నాలుగు సార్లు శంకుస్థాపనలు చేశారంటే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. జాజులపాలెం నుండి అంజలి శనివారం వరకు సుమారు 2 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఈ రహదారి నిర్మాణ పనులను 10 ఏళ్ల క్రితం అప్పటి ఎంపి కొత్తపల్లి గీత లాంఛనంగా ప్రారంభించారు. "దేవుడు కరుణించినా పూజారి బిక్షమెట్టలేదు" అన్న చందంగా అప్పుడు కాంట్రాక్ట్ పనులు దక్కించుకున్న గుత్తేదారు ఆ పనులను ఆదిలోనే నిలిపి వేశాడు. ఆ తరువాత అదే రహదారికి 2018 లో అప్పటి ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి లాంఛనంగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అయినప్పటికీ రహదారి నిర్మాణ పనులు పూర్తి కాలేదు. మొన్నటి ప్రభుత్వ హయంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆ రహదారి నిర్మాణ పనులకు మరలా శంకుస్థాపన చేశారు. ఆ తరువాత జెట్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనూష దేవి, స్థానిక సర్పంచ్ పేట్ల రాజుబాబుతో కలిసి మరో మారు శంకుస్థాపన చేశారు. మండలం మొత్తంలో ఇలా నాలుగు సార్లు శంకుస్థాపనలు జరిగిన రహదారి ఏదైనా ఉందంటే అది అంజలి శనివారం రహదారి మాత్రమే. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఇప్పటికైనా పూర్తి చేస్తారా? లేక మరలా కొత్తగా శంకుస్థాపన చేసి మొదలు పెడతారా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో స్వచ్ఛంద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఫ్రైడే డ్రై డే తప్పకుండా పాటించాలని ఆదేశించారు. క్లీన్ విశాఖ, క్లీన్ అవర్ ఆర్గనైజేషన్ మోటోతో అందరూ పని చేయాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో బుధవారం సాయంత్రం జీవీఎంసీ కమిషనర్ తో కలిసి కలెక్టరేట్ మీటింగ్ హాలులో వివిధ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించాల్సిన పద్ధతులపై, అవలంబించాల్సిన విధానాలపై కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు.

కేవలం ఒక్క వైద్యారోగ్య, మలేరియా విభాగంతోనే ప్రజల ఆరోగ్య పరిరక్షణ సాధ్యం కాదని అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కార్పొరేట్ సంస్థల పరిశరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. టైర్లలో నీరు నిల్వ ఉండటంలో వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అందరిలో చైతన్య నింపాలని, స్వచ్ఛంద పారిశుధ్య చర్యలు చేపట్టేలా అవగాహన కల్పించాలని హితవు పలికారు. కాలువల్లో చెత్త వేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి గంబూషియా చేపలను విడిచిపెట్టాలని చెప్పారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా జ్వరాల కేసులు నమోదైతే సంబంధిత విభాగం అధికారులకు సమాచారం తెలియజేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రయివేటు ఆసుపత్రులపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అలాగే వసతి గృహాల్లో, ఆసుపత్రుల్లో దోమ తెరలని, మెస్ లను వినియోగించాలని సూచించారు. ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. పట్టణ మురికి వాడలపై దృష్టి సారించి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని చెప్పారు. ఏ రోజు తాగునీరు ఆ రోజే సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు.

జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలు కూడా బాధ్యతగా మెలగాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయరాదని, ముఖ్యంగా కాలువల్లో చెత్త వేయరాదని హితవు పలికారు. ఎక్కడైనా అనుకోని విధంగా జ్వరాలు కేసులు నమోదైతే ఆ చుట్టు పక్కల ప్రాంతంలో శానిటైజ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వ్యాధులు ప్రబలకుండా కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో డీఎంఅండ్హెచ్వో పి. జగదీశ్వరరావు, జిల్లా మలేరియా నివారణ అధికారి తులసి, కెజీహెచ్ సూపరింటెండెంట్ కె. శివానంద, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 25 -07-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. చవితి ఉ. 08.24
నక్షత్రం : పంచమి తె. 05.56
వర్జ్యం : తె. 05.41 ల 07.10

## వరద భాధితులకు అన్ని సహాయ సహకారాలు



పాడేరు/అర్పురం/కూనవరం, (విశాఖ సమాచారమ్): వరద బాధితులకు పూర్తి స్థాయిలో వరద సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన నిత్యావసర సరుకుల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కూనవరం మీదుగా వీఆర్పురం మండలానికి ట్రాక్టరులో, నాటు పడవలో జిల్లా కలెక్టర్ ముంపు గ్రామాలలో ప్రయాణించారు. ముందుగా జీడిగుప్ప, రాయి గూడెం గ్రామాలలోని వరద బాధితుల కొండగట్టుపై టార్పాలిన్లతో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న గూళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రాత్రి సమయంలో చీకట్లో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బియ్యము, కందిపప్పు, వంటనూనె, కూరగాయలు అందినది లేనిది కలెక్టర్ ఆరా తీసారు. రాత్రి సమయంలో కిరోసిన్ దీపాలు ఏ విధంగా ఉపయోగించుచున్నది స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది.

అనంతరం మునకలపల్లి గ్రామంలో వరద బాధితుల తాత్కాలిక బరకాలు షెడ్లకు వెళ్లి కూరగాయలు నిత్యవసర వస్తువులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితులకు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టే విధంగా లాంచీలు, నాటు పడవలు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ టీములను, ఫైర్, పోలీస్ అధికారులను సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా నాలుగు మండలాల్లోని వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆయా మండలాలకు దగ్గరలో ఉన్న ఆసుపత్రులలో ముందుగానే జాయిన్ చేయడం జరిగిందని, వరద బాధితులకు ఎక్కడైనా సమస్యలుంటే కంట్రోల్ రూమ్ కు తెలియపరిచిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన బాల బాలికలకు ఎక్కడికక్కడ పౌష్టిక ఆహారం అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ తాసిల్దార్లు మురళీకృష్ణ, సయ్యద్ మౌలానా, ఎంపీడీవోలు ఎ. లక్ష్మి రెడ్డి, ఫణీంద్ర, వెలుగు ఏపీఎం జి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### మద్యంపై ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది: సీఎం చంద్రబాబు

ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీఅడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి"అని చంద్రబాబు సూచించారు.

### ఏపీలో రైల్వే అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

రైల్వే స్టేషన్ ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు చెప్పారు.

అమరావతి, విజయవాడ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని రైల్వే మంత్రి స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. విజయవాడ స్టేషన్ను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అప్గ్రేడ్ చేస్తామన్నారు. అనకాపల్లి స్టేషన్ గురించి వివరాలు నివేదిక రూపంలో ఇస్తానని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి వెల్లడించారు.

**పిల్లలు అందరికీ తల్లికి వందనం:** ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తామని ఎన్నికల ప్రచారంలోనే చెప్పామని, ఆ మాటకు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. నిబంధనలు రూపొందించేందుకు కాస్త సమయం కావాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా రూపొందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ అంశంపై మంత్రులతో చర్చిస్తున్నట్లు చెప్పారు.గతంలో ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి... ఆ తర్వాత రూ.14 వేలు, అనంతరం రూ.13 వేలకు తగ్గిందన్నారు. అర్హత నిబంధనలు కూడా గత ప్రభుత్వం మార్చిందన్నారు. ఇలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరికి రూ.15 వేలు ఇస్తామన్నారు.

### నీట్పై చేసిన వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెబుతారా?: భాజపా

రవిశంకర్ ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు 22, 23, 24 సంవత్సరాల ఫలితాలను పరిశీలించిందని, పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఇకనైనా రాహుల్ ఇటువంటి అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు.

కాగా మే 5న నిర్వహించిన నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణలు వచ్చినప్పటినుంచి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. బాధిత అభ్యర్థుల తరపున పార్లమెంటులో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అయితే నీట్ పరీక్షను రద్దు చేసేందుకు మంగళవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. పరీక్ష ప్రక్రియలో ఎలాంటి వ్యవస్థాగత ఉల్లంఘన లేదని పేర్కొంది. హజారీబాగ్, పట్నాలో పేపర్ లీక్ జరిగిందని వెల్లడించింది.

### ముందు లోయ.. వెనక గొయ్యి :

నేపాల్లో తరచూ విమాన ప్రమాదాలు జరగడానికి ఇలాంటి సవాళ్లతో కూడుకున్న రన్వేలు కూడా ఓ కారణమే అని నిపుణులు చెబుతున్నారు. ఆ దేశంలో ఇలాంటివి ఏడు ఉన్నాయి. భారత్లోనూ ఐదు టేబుల్టాప్ రన్వేలు ఉన్నాయి. శిమ్లా (హిమాచల్ ప్రదేశ్), కోజికోడ్ (కేరళ), మంగళూరు (కర్ణాటక), లెంగ్పుయ్ (మిజోరం), పాక్యాంగ్ (సిక్కిం) రన్వేలు ఈ తరహావే. 2020లో దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసిన కోజికోడ్ విమాన ప్రమాదం జరిగింది ఈ రన్వేపైనే..!

2020 ఆగస్టులో కొవిడ్ మహమ్మారి సమయంలో 'వందేభారత్ మిషన్'లో భాగంగా ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమానం దుబాయి నుంచి కోజికోడ్కు చేరుకొంది. అది ల్యాండ్ అవుతుండగా అదుపు తప్పి రన్వే నుంచి జారి 35 అడుగుల లోయలో పడింది. ప్రమాద సమయంలో విమానంలో 190 మంది ఉండగా.. ఇద్దరు పైలట్లు సహా 21 మంది ప్రాణాలు కోల్పోయారు. అంతకు పదేళ్ల క్రితం 2010 మే 22న దుబాయ్ నుంచి మంగళూరు వచ్చిన మరో ఎయిర్ఇండియా ఎక్స్ప్రెస్ విమానం కూడా ఇదే తరహాలో ప్రమాదానికి గురవ్వగా.. 158 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి.

### ప్రధాన కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

ఆదేశించారు.

ఈ పరిశీలనలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఎస్. ఎస్.వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ వాసుదేవ రెడ్డి, కార్యదర్శి పి.నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు కే.వి.ఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల్, కృష్ణారావు, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంవిడి ఫణి రామ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఏపీ వాలంటీర్లకు జీతాలు పెరిగాయి

ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

వాలంటీర్ల వ్యవస్థను అలాగే కొనసాగిస్తే ప్రస్తుతం వాలంటీర్లుగా ఉన్నవారి పరిస్థితి ఏంటి? రాజీనామా చేసిన వాళ్ల సంగతేంటి? కొత్తవారిని ఈ విధుల్లోకి తీసుకుంటారా? అనే విషయాలపై క్లారిటీ రావాల్సి ఉంది.అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. వాలంటీర్ వ్యవస్థ గురించి మాట్లాడారు. వాలంటీర్ల సేవల్ని ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాన్ని పరిశీలిస్తున్నామన్న పవన్ కళ్యాణ్, వారిని క్రమంగా వివిధ శాఖల్లో కింది స్థాయి ఉద్యోగులుగా మార్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు.ఏ శాఖలో ఎక్కడెక్కడ ఎలాంటి అవసరాలు ఉన్నాయో చూస్తున్నామని పవన్ అన్నారు. తద్వారా త్వరలోనే వాలంటీర్లను వివిధ శాఖల్లోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చే ఆలోచన సర్కారుకు ఉన్నట్లు కనిపిస్తోంది.

# విశాఖ సమాచారమ్

గురువారం 25-07-2024


## పిత్య తర్పణాలకు శ్రేష్టం దక్షిణాయనం

సంవత్సరానికి రెండు ఆయనాలుంటాయి. అవి ఉత్తరాయణం, దక్షిణాయనం. ఆయనం అంటే పయనించడం. సూర్యుడు దక్షిణం వైపుకి పయనిస్తున్నపుడు దక్షిణాయనం, ఉత్తరం వైపుకి పయనిస్తున్నప్పుడు ఉత్తరాయణం అని అంటారు. సూర్యుడు సంవత్సరంలో ఆరు నెలలు దక్షిణం వైపు, మరో ఆరు నెలలు ఉత్తరం వైపు పయనిస్తాడు. భూమిపై రాత్రి పగలు ఉన్నట్టుగానే దేవతలకు కూడా రాత్రి పగలు ఉంటాయని పండితులు చెబుతున్నారు. సూర్యుడు దక్షిణం వైపు పయనిస్తున్నంత కాలం దేవతలకి రాత్రి. ఉత్తరం వైపుకి పయనిస్తున్నంత కాలం పగలు అని శాస్త్రాలు అభివర్ణించాయి.

ఈ కాలగణనం భారతదేశంలో ప్రాచీన కాలంనుండి వస్తోంది. పన్నెండు రాశుల్లో సూర్యుని ప్రవేశాన్నిబట్టి ప్రతినెలా సంక్రాతి వస్తుంది. ఆ పరంపరలో మకరరాశిలో సూర్యుని ప్రవేశం 'మకర సంక్రాతి'గా నాటినుండి ఉత్తరాయణ పుణ్యకాలంగా ఆచరిస్తారు. అదే విధంగా కర్కాటక రాశిలో సూర్యుని ప్రవేశాన్ని దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభంగా లెక్కిస్తారు. దీనినే కర్కాటక సంక్రాంతి అని కూడా అంటారు. కర్కాటక రాశిలో సూర్యుడి ప్రవేశం నాటినుండి మకరరాశిలో సూర్యుడి ప్రవేశం వరకు మధ్య కాలాన్ని దక్షిణాయనం అంటారు.

ఖగోళ శాస్త్రం ప్రకారం జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం, జూలై 16 నుండి జనవరి 14 వరకు దక్షిణాయనం అని అంటారు. దక్షిణాయనంలో పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు ఇవ్వడం, సాత్వికాహారం సేవించడం శుభ ఫలితాలనిస్తాయి. సంక్రమణం ప్రవేశించిన తరువాత మొదటి 6 గంటల 49 నిముషాలు పుణ్యకాలంగా, రెండు గంటల 16 నిమిషాలు అత్యంత పుణ్యకాలంగా శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ సమయంలో స్నాన, దాన, జపాదులు విశేష ఫలితాలనిస్తాయి.

దక్షిణాయనంలో సూర్యకాంతి భూమి మీద తక్కువగా ప్రసరిస్తుంది. కాబట్టి జీవులలో రోగ నిరోధకశక్తి తగ్గిపోయి అనారోగ్యాల పాలవుతారు. అందుకే ఈ కాలంలో బ్రహ్మచర్యం, ఉపవాసాలు, పూజలు, వ్రతాల పేరుతో పాటించే నియమాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. ఎలా చూసిన దక్షిణాయనంలో చేసే జప, దాన, పూజల వలన ఆరోగ్యం, అధ్యాత్మిక ఆనందంతో పాటు దైవానుగ్రహం లభిస్తుంది. పితృ దేవతలు తమ వారసులు ఇచ్చే శ్రాద్ధాలు, విశేష తర్పణాలను స్వీకరించేందుకు దక్షిణాయనంలోనే భూమిపైకి వస్తారని చెబుతారు. ఈ సమయంలోనే పితృదేవతారాధనకు సంబంధించిన మహాళయ పక్షాలు వస్తాయి. పితృదేవతలను సంతృప్తిపరిస్తే వారి అనుగ్రహంతో సంతానాభివృద్ధి జరుగుతుంది. ఈ కాలంలో ధ్యానం, జపాలు, పవిత్ర నదుల్లో స్నానాలు, అన్నదానం, తిల దానం వస్త్ర దానం, విష్ణు పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, సూర్యారాధన, ఆదిత్య హృదయ పారాయణం చేస్తే అవి శరీరానికి, మనసుకు మేలు చేస్తాయని, పాపాలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

దీక్షలు, పండుగలు వంటివి దక్షిణాయనంలో ఎక్కువగా వస్తాయి. దక్షిణాయనంలో దేవతా ప్రతిష్ట, గృహ ప్రవేశం, ఉపనయనం, వివాహంలాంటి కార్యాలు చేయడం తక్కువ. భైరవ, వరాహ, నరసింహ, మహిషాసుర మర్ధిని, దుర్గ లాంటి ఉగ్ర దేవతా మూర్తులను ప్రతిష్ఠించవచ్చని శాస్త్రం చెబుతోంది.

## ఘనంగా గీతం పట్టభద్రుల దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 3168 మంది విద్యార్థులకు డిగ్రీలు. గీతం డీమ్డ విశ్వవిద్యాలయం పట్టభద్రుల దినోత్సవాన్ని (గ్రాడ్యుయేషన్‌డే) ను బుధవారం 24-07-2024న ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుల దినోత్సవానికి ముఖ్యఅతిధిగా ఎక్వైరస్ గ్రూప్ మాజీ మేనేజింగ్ డైరక్టర్ శిల్పాగుప్తా హజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వినూత్న ఆలోచనలతో అవకాశాలను విద్యార్థులు చేజిక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న పలు సవాళ్ళకు పరిష్కారం చూపాలన్నారు.

గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు 35.23 కోట్ల రూపాయల మేర స్కాలర్‌షిప్‌లను అందించి ప్రోత్సహించిందని అలాగే 55 మంది పరిశోధకలకు మూర్తి రీసెర్చి ఫెలోషిప్‌లను అందించామన్నారు. దేశంలోని ప్రముఖ సంస్థల నుంచి 63 పరిశోధన ప్రాజెక్టులను నిర్వహిస్తున్నామన్నారు. గీతంలో జరుగుతున్న అధ్యయనాలను గుర్తిస్తూ భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం రూ 13.43 కోట్లతో పర్స్ ప్రోగ్రామ్ (ప్రమోషన్ ఆఫ్ యూనివర్సిటీ రీసెర్చి అండ్ సైంటిఫిక్ ఎక్సలెన్స్) మంజూరు చేసిందని వెల్లడిరచారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి ఐ-టిబిఐ (ఇన్‌క్లూజివ్ టెక్నాలజి బిజినెస్ ఇంక్యూబేటర్ కేంద్రాన్ని గీతంలో నెలకొల్పడానికి డిఎస్‌టి ముందుకు వచ్చిందని తెలిపారు. భారత ప్రభుత్వ టెలీకమ్యూనికేషన్ విభాగం (బిఎస్ఎన్ఎల్) గీతంలో 5జి టెక్నాలజి అద్యయన కేంద్రాన్ని నెలకొల్పిందని వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఆయన గీతం పరిశోధకులు, విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు. సిలబస్‌లను, బోధన విధానాలను నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) కు అనుగుణంగా మార్పు చేశామని తెలిపారు. విశ్వవిద్యాలయం అధ్యాపకులు గడిచిన ఏడాదిలో 2000 పరిశోధన పత్రాలను వెలువరించారని, 12 కన్సల్టెన్సి ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని తెలిపారు.

గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల దినోత్సవంలో 3వేల మందికి పైగా విద్యార్థులు పట్టాలను అందుకున్నారు. గీతం పట్టభద్రుల దినోత్సవంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్. గంగాధరరావు, కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు సంప్రదాయంగా నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవ నడకలో (అకడమిక్ ప్రొసెషన్) లో పాల్గొన్నారు.

విశాఖ ప్రాంగణం నుంచి 2023-24 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 2818 మంది పట్టభద్రులకు డిగ్రీలను, 99 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్‌లను (పిహెచ్‌డి), అత్యుత్తమ ప్రతిభను కనబరిచినం దుకు 44 మంది విద్యార్థులకు బంగారు పతకాలను పట్టభద్రుల దినోత్సవంలో అందజేశారు.

## వైసీపీకి ఆళ్ల రాజీనామా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైకాపా రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, విశాఖ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్ వైకాపా కి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పార్టీ పిలుపు మేరకు తాను శక్తివంచన లేకుండా విశాఖపట్నం పార్లమెంటు పరిధిలో పనిచేశానని, కానీ నిజమైన కార్యకర్తకి నాయ కుడికి పార్టీలో న్యాయం జరగలేదని అన్నారు. ప్రస్తుత పార్టీలో నడుస్తున్న పరిణామాలు ప్రజల తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే వాళ్ళలో తానొక "డిగా రానున్న కాలంలో నిస్వార్థ రాజకీయాలనుముందుకుతీసుకెళ్లాలని నిర్ణయం చుకుంటూ విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షపదవికి రాజీనామా చేస్తున్నానని అన్నారు. గత 10 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నాకు చేదోడని అందించినటువంటి ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రులను మోసం చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం మరోసారి తీవ్ర ద్రోహం చేసింది. రాష్ట్రానికి కేటాయించే నిధులు స్పష్టంగా పేర్కొనబడలేదు. రాజదాని అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు పలు ఆర్థిక సంస్థల ద్వారా ఇస్తామని తెలియజేశారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రం అప్పుల ఊబిలో వుంది. దానికి తోడు 15వేల కోట్ల రూపాయలు అప్పులు ఇప్పించే దానికన్నా గ్రాంట్లు రూపంలో ప్రకటించి వుంటే కొంత ఆర్థిక ఉపసమనం కలిగి ఉండేదని సిపిఎం



అనకాపల్లి జిల్లా కార్యదర్శి కే లోకనాథం అన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి, రైల్వేజోన్, మెట్రోకు నిధులు కేటాయించలేదు. గత పది సంవత్సరాల నుండి రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్రోహం చేస్తోంది. విభజన చట్టంలో వున్న పోలవరానికి 12వేల కోట్లు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. అనేక రాష్ట్రాలకు అత్యధిక నిధులు కేటాయించారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వ భాస్వామ్యంలో ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణం నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమైనది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది అన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయము పక్కనే ఉన్న ఈవీఎం వేర్హౌస్ నందు భద్రపరిచిన ఈవీఎం మిషన్లను బుధవారం ఉదయం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలలో భాగంగా తనిఖీ నిర్వహించారు. సిసి కెమెరాల పనితీరు, ఇతర పరిస్థితులను గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భద్రతాపరమైన చర్యలు గురించి తెలుసుకొని, అప్రమత్తంగా ఉండాలని అక్కడ అధికారులను ఆదేశించారు. అనంతరం లాగ్ బుక్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వై శ్రీనివాసరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, డిప్యూటీ తాసిల్దార్ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఒక్కసారిగా వెనక్కి వెళ్లిన సముద్రం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో సముద్రం ఒక్కసారిగా వెనక్కి వెళ్ళింది. ఒక్కసారిగా సముద్రం వెనక్కి వెళ్లడంతో ఆర్కే బీచ్ వద్ద రాళ్లు బయటపడ్డాయి. విశాఖ బీచ్ లో ఏ చిన్నపాటి మార్పు జరిగినా ప్రజలు ఇట్టే గుర్తుపట్టేస్తారు. ఎందుకంటే విశాఖ వాసులు నిత్యం ఏదో ఒక సమయంలో బీచ్ ని సందర్శించి వెళ్లనిదే రోజు గడవదు. నగరంలో ఉన్న యువత, మహిళలు, పిల్లలు పెద్దలు అందరూ కుటుంబాలుగా వచ్చి బీచ్ లోనే ఆడి పాడి వెళ్తారు.

నిత్యం బీచ్ తోనే జీవితం ముడిపడి ఉండడంతో ఏ చిన్నపాటి మార్పులైనా ఇట్టే పసికట్టేస్తారు. విశాఖ బీచ్ కి వచ్చిన జనం ఇంత భారీ స్థాయిలో సముద్రం ఎందుకు వెనక్కి పోయిందా అని ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. సముద్రం వెన్నక్కి వెళ్ళడం తో ఆర్కే బేచ్ వద్ద బయటపడ్డ రాళ్లు సెల్ఫీ పాయింట్ గా మారాయి. పెద్ద ఎత్తున యువకులు పర్యాటకులు వచ్చి సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.

ఇలా రాళ్ల పై ఫొటోస్ తీసుకోవడం చాలా బాగుంది అని పర్యాటకులు అంటున్నారు. సాధారణంగా ఆటు పోటు సమయంలో సముద్రం కొద్దిగా కాస్త వెనక్కి వెళ్ళడం లేదంటే ముందుకు రావడం, సముద్రం ఎత్తు పెరగడం లాంటి అనేక ఘటనలు చూస్తుంటాం.. కానీ ఈసారి ఈ స్థాయిలో వెనకకుపోవడం తో ఆశ్చర్యానికి గురవుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో విశాఖ నగరవాసులు అందరూ కూడా విశాఖ సాగర తీరానికి వచ్చి ఎంజాయ్ చేస్తున్నారు. చల్లటి వాతావరణం లో సెల్ఫీలు తీసుకుంటూ ఆనందంలో తేలియాడుతున్నారు.

వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఇంటికే పరిమితమైన నగరవాసులు ఒక్కసారిగా వర్షాలు తగ్గడంతో అధిక శాతం ఆర్కే బీచ్ కి వచ్చి గడుపుతున్నారు. అధిక శాతం ఇటువంటి రాళ్లు ఫిషింగ్ హార్బర్ కు దగ్గర్ల ఉండేవి. అవి ప్రమాదకరంగా ఉండడంతో పర్యాటకలను అటుగా వెళ్లేందుకు నిషేధించారు. ఇప్పుడు ఆర్కే బీచ్ లో సముద్రం వెనక్కి వెళ్లడంతో రాళ్లు బయటపడ్డాయి. సెల్ఫీల కోసం ముందుకు వెళుతున్న యువకులు కాస్త జాగ్రత్తలు తీసుకోవాలని బీచ్ పోలీసులు కూడా చెబుతున్నారు.

## ఢిల్లీల్లో జగన్ ధర్నాలో పాల్గొన్న వాసుపల్లి గణేష్ కుమార్




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని న్యూ ఢిల్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి విశాఖ సౌత్ మాజీ ఎమ్మెల్యే శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు హాజరయ్యారు. ఏపీలో కూటమి పార్టీలు చేస్తున్న ధ్వంసరచనకు నిరసనగా జగన్ అధ్యక్షతన బుధవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్న విషయం తెల్సిందే. కార్యక్రమంలో సౌత్ కార్పొరేటర్లు, వార్డ్ ప్రెసిడెంట్ నాయకులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల నాటి లోహ విహంగం..

నేపాల్‌లో ప్రమాదానికి గురైన విమానం దాదాపు 20 ఏళ్ల క్రితం తయారైనట్లు తెలుస్తోంది. వాస్తవానికి దీనిని నిర్వహిస్తున్న శౌర్య ఎయిర్‌లైన్స్ కూడా గతంలో ఆర్థిక కష్టాలతో వార్తల్లో నిలిచింది. ఈ ఎయిర్ లైన్స్ 2018లో తీవ్ర ఆర్థిక సమస్యల్లో చిక్కుకుపోయింది. కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్టు ఆపరేటర్‌కు 3,55,000 డాలర్ల బకాయిలను కూడా చెల్లించలేకపోయింది. దీంతో అదే ఏడాది ఈ విమానయాన సంస్థకు ఎయిర్‌పోర్టు సేవలను నిలిపివేసింది.

ఆ తర్వాత కొన్నేళ్లకు భారత్‌కు చెందిన కుబేర్ గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకోవడంతో తెరిపిన పడింది. దీంతో 49 శాతం వాటా భారత్ సంస్థ చేతికి వచ్చింది. ఈ డీల్ విలువ 5.6 మిలియన్ డాలర్లు. మిగిలిన వాటాలు నేపాల్ జాతీయుల వద్దే ఉన్నాయి. అక్కడి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంతకుమించిన వాటా వైమానిక రంగ సంస్థల్లో విదేశీయులకు ఉండకూడదు.

ఇక ఈ ఎయిర్‌లైన్స్ 50 సీట్ల సామర్థ్యం ఉన్న కెనెడియన్ బంబార్డియర్ సీఆర్‌జే-200 శ్రేణికి చెందిన మూడు విమానాలను నడుపుతోంది. వీటిల్లో 9ఎన్-ఏఎంఈ రిజిస్ట్రేషన్ విమానం నేడు ప్రమాదానికి గురైంది. దీనిని 2003లో నిర్మించారు. తాజాగా దీని నిర్వహణ నిమిత్తం పోఖరా ఎయిర్‌పోర్టుకు బయల్దేరింది. ఈ ప్రమాదంలో మరణించిన వారంతా శౌర్యా ఎయిర్‌లైన్స్‌కు చెందిన సిబ్బందే. ఈ విమానం ప్రయాణం ప్రారంభించిన వెంటనే రన్‌వే దక్షిణం వైపున హఠాత్తుగా నియంత్రణ కోల్పోయి.. పక్కనే ఉన్న గొయ్యిలో పడి ప్రమాదానికి గురైంది.

ఆర్థికంగా కోలుకోవడం కోసం శౌర్యా ఎయిర్‌లైన్స్ వ్యయ నియంత్రణ కోసం చర్యలు చేపట్టిందని హెచ్‌ఆర్‌ఎం నివేదిక చెబుతోంది. ఈక్రమంలో 40మంది సిబ్బందిని తొలగించింది. ప్రస్తుతం ఈ సంస్థ వాడే విమానాలకు కూడా నిర్వహణ చెకింగ్స్ చేయాల్సి ఉందని పేర్కొంది. అదే సమయంలో అంతగా లాభదాయకం కాకపోవడంతో కుబేర్ గ్రూప్ కూడా దీనిలో పెట్టుబడుల్ని నిలిపివేసినట్లు ఆ పత్రిక కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ఈ సంస్థలోని పైలట్లు కూడా ఇతర కంపెనీల్లో కొలువుల కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఫలితంగా సంస్థ దాదాపు మూసివేత స్థితిలో ఉందని హెచ్‌ఆర్‌ఎం కథనంలో పేర్కొంది.

## గంజాయి కేసులో ముద్దాయి కి శిక్ష ,వెయ్యి రూపాయలు జరిమానా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గంజాయి కేసులో ముద్దాయికి నాలుగు సంవత్సరాల ఐదు నెలలు కారాగారి శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ అనకాపల్లి పదవ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెల్లడించింది.

కేసు వివరాలు 2020 జనవరి 24న పరవాడ పోలీస్ స్టేషన్ వారికీ రాబడిన సమాచారం మేరకు ఎస్సై గోపి వారి సిబ్బంది తో ఉదయం 06.30 గంటలకు లంకెలపాలెం జంక్షన్ వద్ద అనుమానాస్పద వ్యక్తి బ్యాగ్ ను తగిలించుకుని వెళ్ళుచుండగా పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో పట్టుబడ్డాడు. బ్యాగ్ ను తనిఖీ చేయగా 4 కేజీలు గంజాయి లభ్యమయింది. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని, పరవాడ పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేయగా ఎస్సై రమేష్ న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత అనకాపల్లి,10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు గౌరవ న్యాయమూర్తి నందనవనం శ్రీవిద్య ముద్దాయి అయిన నీలకాయల మోహన్ కు 4 సంవత్సరాల 5 నెలలు కారాగార శిక్ష మరియు .1,000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పి.పి వడ్డాది వెంకట్రావు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవ 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, అనకాపల్లి. ఈ తీర్పును వెల్లడించడం జరిగింది.జిల్లా ఎస్పీ ఎం.దీపిక దర్యాప్తు అధికారి ఎస్సై గోపి, పీ.పీ వడ్డాది వెంకట్రావు , స్టేషన్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

# కొబ్బరి బోండంలోని లేతకొబ్బరిని ఇలా తింటే గుండెకి మంచిది..



కొబ్బరిబోండాల సీజన్ వచ్చేసింది. అయితే, కొంతమంది కొబ్బరిబోండాం తాగక అలానే బోండాన్ని పడేస్తారు. అలా కాకుండా కొంతమంది కొబ్బరిని తింటారు. నిజానికి, ఈ కొబ్బరి తినడం చాలా మంచిది. దీనిని అస్సలు మిస్ చేయకుండా తినాలని చెబుతున్నారు

**కొబ్బరితో లాభాలు..** కొబ్బరిబోండాంలోని కొబ్బరిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది ఇమ్యూనిటీని పెంచుతుంది. కొబ్బరిలో లారిక్ యాసిడ్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి స్కిన్‌కి చాలా మంచిది. ఇందులో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అందుకే, దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుందన్న భయం ఉండదు. గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**కొబ్బరితో వంటలు..** తాజా కొబ్బరిని తినడం మంచిది. వీటిని మనం రెగ్యులర్‌గా అలానే తింటే బోర్ కొడుతుంది. అలా కాకుండా వీటితో కొన్ని వంటలు చేసుకోవచ్చు. దీని వల్ల టేస్టీ ఫుడ్ ఐటెమ్స్‌ని మనం ఎంజాయ్ చేసినట్లు ఉంటుంది. మరి ఆ వంటలు ఏంటి.. ఎలా చేయాలో చూద్దాం.

**ఖీర్..** కొబ్బరితో ఖీర్.. అది కూడా లేత కొబ్బరి చాలా టేస్టీగా ఉంటుంది.ఇందుకోసం ముందుగా కావాల్సిన పదార్థాలు ఏంటో చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు..**

1 కప్పు కొబ్బరి, 1 కప్పు కొబ్బరి నీరు, 1 టేబుల్ స్పూన్ తేనె, ఓ ఐదారు చుక్కల వెనీలా ఎసెన్స్,

**తయారీ విధానం..** ముందుగా లేత కొబ్బరిని బయటికి తీసి బ్లెండర్‌లో వేసి కొబ్బరి నీరు, తేనె, వెనీలా ఎసెన్స్ వేయండి. దీనిని స్మూతీలా అయ్యేవరకూ మిక్సీ పట్టండి. ఇందులో కొద్దిగా నట్స్ కూడా మీరు యాడ్ చేసుకోవచ్చు.

**కొబ్బరి లడ్డూ..** కొబ్బరి లడ్డూ చాలా టేస్టీగా ఉండే ఈ లడ్డూలను ఈజీగా చేసుకోవచ్చు. ఇందుకోసం కావాల్సిన పదార్థాలను చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు..** 1 కప్పు లేత కొబ్బరి, 1 కప్పు పాలపొడి, ముప్పావు కప్పు పంచదార, పావు కప్పు నెయ్యి, పావు టీస్పూన్ యాలకుల పొడి, 2 టేబుల్ స్పూన్ల జీడిపప్పు తరుగు.

**తయారీ విధానం..** పాన్‌లో నెయ్యి వేసి మీడియం మంటపై వేడి చేయండి. ఇందులో సన్నగా తరిగిన లేత కొబ్బరి వేసి ఫ్రై చేయండి. ఇందులో యాలకుల పొడి, పాలపొడి వేయాలి.


మరో పాన్‌లో చక్కెర, అరకప్పు నీరు పోయండి. దీనిని పాకంలా చేయండి. ఇప్పుడు అందులో కొబ్బరి, పాలపొడి మిశ్రమాన్ని పాకంలో వేయండి. దీనిని బాగా కలపండి. సిమ్‌లో పెట్టి మిశ్రమం మొత్తం పాన్ నుంచి విడిపోయే వరకూ ఫ్రై చేయండి. ఇప్పుడు ఇందులో జీడిపప్పు వేసి మంట ఆర్పేయండి. చేతులకి నెయ్యి రాసి మిశ్రమం గోరువెచ్చగా అయ్యాక మిశ్రమాన్ని లడ్డూల్లా చేసుకోవాలి.

**కొబ్బరి ఐస్‌క్రీమ్..**

**కావాల్సిన పదార్థాలు..** కప్పు కొబ్బరి మలై, 1 కప్పు కొబ్బరి నీరు, 1 కప్పు హెవీ క్రీమ్, అరకప్పు చక్కెర, 1 టీ స్పూన్ వెనీలా ఎసెన్స్.

**తయారీ విధానం..** ముందుగా కొబ్బరిని నీటితో కలిపి మిక్సీ వేసి బ్లెండ్ చేయండి. ఇప్పుడు అందులో హెవీ క్రీమ్, షుగర్, వెనీలా ఎసెన్స్ వేసి బాగా మిక్సీ పట్టండి. ఇప్పుడు తయారైన స్మూతీని స్టిక్ బ్లెండర్‌తో మరోసారి బ్లెండ్ చేసి ఓ టిన్‌లో వేసి ఫ్రిజ్‌లో 4 నుంచి 5 గంటల పాటు ఫ్రీజ్ చేయండి. తయారైన ఐస్‌క్రీమ్‌ని నట్స్, ఫ్రూట్స్‌తో గార్నిష్ చేయండి.

# మీ నడక స్టైల్ మారిందా..?!



లివర్ మన శరీరంలో నుంచి విషపదార్థాలను తొలగిస్తుంది. కొవ్వులు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్‌లను జీవక్రియ చేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది. గ్లైకోజెన్, విటమిన్లు, మినరల్స్‌ను నిల్వ చేస్తుంది. లివర్ అల్బుమిన్, ప్లాస్మా ప్రొటీన్‌లను సంశ్లేషణ చేస్తుంది. రోగనిరోధక శక్తి, జీవక్రియ, పోషకాల సరఫరా, నిల్వ చేయటంలో కాలేయం చాలా అవసరం. లివర్ మన శరీరంలో దాదాపు 500 రకాల పనులను చేస్తుంది. మనం లివర్‌ను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.

అయితే, ప్రస్తుతం ఫ్యాటీ లివర్ సమస్యతో ఎంతో మంది బాధపడుతున్నారు. మనదేశంలో 9% నుంచి 32% మంది ఫ్యాటీ లివర్‌తో ఇబ్బంది పడుతున్నారు. లివర్‌లో అదనపు కొవ్వు పేరుకుపోవడాన్ని.. హెపాటిక్ స్టీటోసిస్ అని కూడా అంటారు. ఫ్యాటీ లివర్ సమస్య రెండు రకాలు ఉంటుంది. 1. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, 2. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్. ఆల్కహాల్ ఎక్కువగా తాగేవారికి ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే అవకాశం ఉంది. ఆల్కహాల్ తక్కువగా, అసలు తాగని వారిలో ఫ్యాటీ లివర్ సమస్య వస్తే.. దాన్ని నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. కొన్నిరకాల జబ్బులు, జన్యువులు, ఆహారం, జీర్ణకోశ వ్యవస్థ లోపం, అధిక బరువు, డయాబెటిస్ సమస్యతో బాధపడేవారికి.. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. రెండు రకాల ఫ్యాటీ లివర్ సమస్యలు ప్రాణాంతకమని అంటున్నారు.

**ఈ లక్షణాలు ఉంటాయి..** ఫ్యాటీ లివర్ కారణంగా.. పొత్తికడుపు నొప్పి, కడుపు నిండుగా ఉండటం, వికారం, ఆకలి లేకపోవటం, బరువు తగ్గడం, చర్మం పసుపు రంగులోకి మారడం, కళ్లు తెల్లగా మారడం, పొత్తికడుపు, కాళ్లు ఉబ్బటం, అలసట, మానసిక గందరగోళం, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**నడక మారుతుంది..** రెండు రకాల ఫ్యాటీ లివర్ డిసీజ్‌లలో, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ న్యూరోలాజికల్ వ్యాధులకు.. వాస్కులర్ రిస్క్ ఫ్యాక్టర్‌లలో ఒకటి అని, తెలిపింది. లివర్ సమస్యల కారణంగా.. శరీరంలోని అనేక విధులను ఎఫెక్ట్ అవుతాయి. ఫ్యాటీ లివర్ సమస్య కారణంగా మానసిక స్థితి, మాట్లాడే విధానం, నిద్ర, వ్యక్తి కదలికలలోనూ మార్పులకు దారితీస్తుంది. వాకింగ్ స్టైల్‌లో మార్పులు కనిపిస్తే.. ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచిస్తాయని పేర్కొంది.

**ఈ మార్పులు ఉంటాయి..** లివర్ ట్రస్ట్ ప్రకారం, ఫ్యాటీ లివర్ కారణంగా వ్యక్తి నడకలో అత్యంత సాధారణంగా రెండు మార్పులు కనిపిస్తాయి. నడక అస్థిరంగా ఉంటుంది, తూలుతూ ఉంటారు. నడకలో సమన్వయం ఉండదు. లాస్ట్ స్టేజ్ ఫ్యాటీ లివర్ సమస్యలు, పార్కిన్సన్స్ మధ్య సారూప్యతను అధ్యయనాలు స్పష్టం చేశాయి. న్యూరోలాజికల్ ఎగ్జామినేషన్ రిపోర్ట్ ప్రకారం, "పార్కిన్సన్స్ వ్యాధిలా కాకుండా.. ఫ్యాటీ లివర్‌లో నడక, భంగిమలో సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..** ఫ్యాటీ లివర్ ముప్పును తగ్గించుకోవడానికి జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ఫ్యాటీ లివర్ సమస్యకు దూరంగా ఉండటానికి మంచి పోషకాహారం తీసుకోవాలి. కొవ్వులు, నూనె పదార్థాలు తగ్గించాలి. సంతృప్త కొవ్వులకు బదులు అసంతృప్త కొవ్వులతో కూడిన చేపలు, అవిసె గింజలు, అక్రోట్ల వంటివి తీసుకోవాలి.

కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడిగిన తర్వాతే తినాలి. దీంతో ఫెర్టిలైజర్స్ ప్రభావాలను తగ్గించుకోవచ్చు.

చక్కెర ఎక్కువగా ఉండే కూల్‌డ్రింకులు, స్పోర్ట్స్ డ్రింక్స్, వంటి వాటికి దూరంగా ఉండాలి.

స్మోకింగ్, ఆల్కహాల్ మానేయాలి.

రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

# ప్రాసెస్ చేసిన ఫుడ్ ఎడా పెడా తినేస్తున్నారా?



ప్రస్తుత కాలంలో ఎక్కడ చూసినా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ విరివిగా కనిపిస్తూ ఉన్నాయి. అయితే వీటిని తీసుకుంటే, ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు ముసలితనం కూడా చాలా త్వరగా వస్తుందని, క్యాన్సర్ సహా పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాల్లో ఎక్కువగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచేందుకు రసాయనాలను వాడుతూ ఉంటారు. ఇది హార్మోన్లను ప్రభావితం చేస్తూ ఉంటాయి. ముఖ్యంగా కూల్ డ్రింకులు, ప్యాక్ చేసిన చిరుతిళ్లు, అలాగే పలు రకాల స్నాక్స్, చీజ్, ప్రాసెస్డ్ క్రీం, బటర్ వంటివి తీసుకోవడం ద్వారా జబ్బుల బారిన పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ముసలితనం త్వరగా వస్తుంది: ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వయసు పైబడిన వారిగా కనిపిస్తారు. ఇటీవలి అధ్యయనం ప్రకారం, ప్రాసెస్ చేసిన ఆహారం ,పెరుగుతున్న వయస్సుకు మధ్య సంబంధం ఉందని తేలింది. అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో చక్కెర, నూనెలు, పిండి పదార్థాలు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని ఎక్కువ రోజులు తీసుకోవడం వల్ల వయసు పైబడిన వారిలా కనిపిస్తారు. ప్రతిరోజూ ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వయస్సును పెంచేక్రోమోజోమ్ టెలోమియర్ ను ప్రోత్సహిస్తుంది. బదులుగా పండ్లు, కూరగాయలతో కూడిన ఆహారం తీసుకుంటే దీర్ఘకాలిక అనారోగ్యాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 2020లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు చక్కెర, ఉప్పు, కొవ్వు , పిండి పదార్థాలతో నిండి ఉంటాయి. వాటిని తీసుకోవడం ద్వారా, మీరు నడి వయస్సు నుచే వృద్ధులుగా కనిపించడం ప్రారంభిస్తారు.

**ఊబకాయం:** ప్రాసెస్డ్ ఫుడ్‌లో ఉండే కృత్రిమ చక్కెర ఊబకాయం సమస్యను పెంచుతుంది. కొన్నిసార్లు వీటి వినియోగం దీర్ఘకాలిక వ్యాధులను కూడా ఆహ్వానించవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాలలో చక్కెరను ఎక్కువగా ఉపయోగిస్తారు. కార్న్ సిరప్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, సుక్రోజ్, మాల్టోస్ లాంటి ఇతర చక్కెరలను కూడా ఉండవచ్చు. రోజువారీ ఆహారంలో 10 శాతానికి మించిన చక్కెరలు శరీరానికి హానికరం.

**మెటబాలిక్ సిండ్రోమ్:** ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల్లో మెటబాలిక్ సిండ్రోమ్‌తో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఇది అనేక ప్రమాద కారకాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది గుండె జబ్బులు , టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. మెటబాలిక్ సిండ్రోమ్ వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది.

**ఇన్‌ఫ్లమేటరీ బౌల్ సిండ్రోమ్:** ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటే ఇన్‌ఫ్లమేటరీ బౌల్ సిండ్రోమ్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. దీనిని క్రోన్ వ్యాధి లేదా అల్సరేటివ్ కొలిటిస్ అని కూడా అంటారు. ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉండే రసాయనాల ప్రభావంతో వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఉదాహరణకు, బ్రెడ్, పీనట్ బటర్, కేక్ మిక్స్‌లు, సలాడ్ డ్రెస్సింగ్‌లు, సాస్‌లు, పెరుగు, పుడ్డింగ్, ప్రాసెస్ చేసిన చీజ్, ఐస్ క్రీం , డెజర్ట్‌లు మొదలైన ప్రాసెస్ ఫుడ్స్ అదే పనిగా తింటే ఇన్‌ఫ్లమేటరీ బౌల్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉంది.

# బెల్లం చాయ్‌తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



మన చుట్టూ చాలా మంది టీ ప్రియులు కనిపిస్తారు. చాలామందికి గంటకొకసారి టీ తాగకపోతే వారికి రోజు గడవదు. టీ లేకుంటే వారికి రోజులో ఏ పని సాగదు. ఇలా రోజుకు ఎన్నోసార్లు టీ తాగుతూ ఉంటారు. అయితే, చక్కెర టీ తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరం. ఇది క్రమంగా, ఊబకాయం, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలా ఎక్కువ సార్లు టీ తాగడం వల్ల అందులో ఉన్న చెక్కర శాతం క్యాలరీలను మన శరీరంలోకి వెళ్ళేలా చేస్తాయి. మన శరీరంలో కేలరీలు అధికంగా ఉండటం వల్ల శరీర బరువు గణనీయంగా పెరుగుతారు. అధిక బరువు పెరగటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే టీ లో చెక్కర కు బదులుగా బెల్లం వాడటం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, బెల్లం టీ రుచికరమైనది మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బెల్లం టీ తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతారు.

**బరువు తగ్గడం:** బరువు తగ్గే క్రమంలో చాలా మంది టీ తాగడం మానేస్తారు . అయితే చక్కెరకు బదులు బెల్లం టీ తాగితే శరీరంలోని క్యాలరీలు తగ్గుతాయి. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది.

**జీర్ణక్రియ:** బెల్లంలోని విటమిన్లు, ఖనిజాలు అన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి . బెల్లం టీ తాగడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. దీని వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

**రక్తహీనత సమస్యకు పరిష్కారం:** చాలా మంది వివిధ కారణాల వల్ల రక్తహీనతతో బాధపడుతున్నారు. దీనిని నివారించడానికి, పాలు-బెల్లం, బెల్లం టీ ఉత్తమ పరిష్కారం. బెల్లంలోని ఐరన్ కంటెంట్ కారణంగా, బెల్లం టీ తీసుకోవడం వల్ల రక్తహీనత నయమవుతుందని చెబుతారు.

టీ లో బెల్లం తో పాటు కొద్దిగా అల్లం, మిరియాలు వేసుకొని తాగడం ద్వారా మన శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగుపడటంతో పాటు ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి వచ్చే వ్యాధులతో పోరాడటానికి రోగనిరోధక శక్తి ఎంతగానో ఉపయోగపడుతుంది. బెల్లం లో అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల మన శరీరంలో ఏర్పడే ఫ్రీరాడికల్స్ ను తొలగిస్తుంది.

# టమాటా ఎక్కువగా తింటున్నారా..!
# ఈ వ్యాధి ప్రమాదం పొంచిఉన్నట్టే..!



మనకు విరిగా దొరికే కూరగాయాల్లో టమాటా ఒక్కటి. కొన్ని సందర్భాల్లో ఈ టమాటాలు చాలా తక్కువ ధరకు దొరుకుతాయి. అందుకే మనం టమాటాలు ఎక్కువగా వాడతాం. దాదాపు ప్రతి వంటలో టమాటా వేస్తాం. చివరికి చికెన్ కర్రీలో కూడా టమాటా వేస్తాం. ఈ టమాటాలో చాలా పోషకాలు ఉంటాయి. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే సులువుగా బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. టమాటా తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**టమోటాలు తినడం వల్ల కలిగే ఆరోగ్య నష్టాలు:**

పొట్ట సమస్య: టమోటా ఎక్కువగా తింటే అనేక సమస్యలు వస్తాయి. మీరు ఆహారం తిన్న తర్వాత కడుపు ఉబ్బరంతో బాధపడుతున్నట్టయితే, టమోటాలు తినడం మానేయండి. దీన్ని తీసుకోవడం వల్ల పేగు సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. మరోవైపు, మీకు ఇప్పటికే మలబద్ధకం ఉంటే, మీరు పొరపాటున కూడా టమోటాలు తినకూడదు.

అలర్జీ సమస్య: టమోటాలో ఉండే హిస్టమిన్ సమ్మేళనం అలర్జీని కలిగిస్తుంది. కాబట్టి, టమోటాలను అధికంగా తీసుకోవడం వల్ల దగ్గు, తుమ్ములు, గొంతు మంట, ముఖం, నాలుక వాపు వంటివి వస్తాయి. అయితే మీకు ఇప్పటికే అలెర్జీ సమస్య ఉంటే, మీరు టమోటాలు తీసుకోవడం మానేయాలి.

కిడ్నీ స్టోన్ సమస్య: క్యాల్షియం పుష్కలంగా ఉండే టమోటాలు కిడ్నీలో రాళ్లను కలిగిస్తాయి. ఇందులో క్యాల్షియం ఎక్కువగా ఉండడమే దీనికి కారణం. కాబట్టి, మీరు కూడా టమోటాను ఎక్కువగా తీసుకుంటే ఈ రోజు నుండే జాగ్రత్త పడండి. లేదంటే ప్రమాదం బారిన పడాల్సి ఉంటుంది.

# విటమిన్ డి ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నారా..



శరీరంలో ఎముకలు, దంతాలు, కండరాలని హెల్దీగా ఉంచడంలో విటమిన్ డీ కీ రోల్ పోషిస్తుంది. పిల్లల్లో రికెట్స్, ఎముకల సమస్యలు రాకుండా ఉంటుంది. కండరాల సమస్యలు రాకుండా ఉంటుంది.

**విటమిన్ డి తక్కువగా ఉంటే..** శరీరంలో విటమిన్ డి తక్కువగా ఉంటే బోన్స్ డెన్సిటీ తగ్గుతుంది. ఇది బోలు ఎముకల సమస్యలు, పగుళ్ళ ప్రమాదానికి కారణమవుతుంది. ఈ కారణంగా పిల్లల్లో రికెట్స్ సమస్యకు దారి తీస్తుంది. ఇది పిల్లల్లో ఎముకల సమస్యలు రావడానికి కారణమవుతుంది. మధుమేహం, హై బీపి, క్యాన్సర్ వంటి సమస్యలు కూడా విటమిన్ డితో సంబంధమున్నట్లుగా నిపుణులు గుర్తించారు. మార్చి చివర్లో, ఏప్రిల్ ప్రారంభం నుండి సెప్టెంబర్ చివరి వరకూ విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది.

**లక్షణాలు ఏంటంటే..** లాయిడ్స్ ఫార్మసీ ప్రకారం, శరీరంలో విటమిన్ డి స్థాయిలు ఇమ్యూనిటీకి చాలా మంచిది. విటమిన్ డి కారణంగా ఫ్లూ, జలుబు, సాధారణ ఇన్ఫెక్షన్స్‌ని ఎదుర్కోవడంలో విటమిన్ డి హెల్ప్ చేస్తుంది. మీరు రెగ్యులర్‌గా సిక్ అవుతుంటే, ఆరోగ్య సమస్యలు వస్తుంటే తగినంత విటమిన్ డి లేదని అర్థం.

తరచుగా హెల్త్ ప్రాబ్లమ్స్ రావడమే కాకుండా కొన్ని లక్షణాల ద్వారా కూడా విటమిన్ డిని లోపాన్ని గుర్తించొచ్చు.

అలసట, తగినంత నిద్ర లేకపోవడం, ఎముకల నొప్పి, డిప్రెషన్, జుట్టు రాలడం, కండరాల బలహీనత, ఆకలి లేకపోవడం.

**ఏం తినాలంటే..** సూర్యరశ్మికి, ఆరోగ్యకరమైన, హెల్దీ ఫుడ్ తీసుకోవడం వల్ల సరిపడా విటమిన్ డి అందుతుంది. అయినప్పటికీ, చలికాలంలో సూర్యరశ్మి లేని కారణంగా ఎండ తగలదు. దీంతో విటమిన్ డి సరిగ్గా అందక లోపం ఉంటుంది.

విటమిన్ డి ఏయే ఫుడ్స్‌లో ఉంటుందంటే..

చేపలు.. ఆయిలీ ఫిష్, సాల్మన్, సార్డినెస్, హెర్రింగ్, మాకేరెల్, రెడ్ మీట్, లివర్, గుడ్డు పచ్చసొన, ఫోర్టిఫైడ్ ఫుడ్స్..ఫ్యాట్ ఫుడ్స్, సెరల్స్.

ఎండ, విటమిన్ డి ఎక్కువగా ఉండే ఆహారాలు తినడం మాత్రమే కాదు.. రోజువారీ విటమిన్ అవసరాన్ని తీర్చుకునే మార్గాలు కాదు..

**సప్లిమెంట్స్ ఎక్కువగా తీసుకుంటే..** ప్రజలు ఆహారం నుండి తగినంత విటమిన్ డి పొందడం కష్టం కాబట్టి, ప్రతి ఒక్కరూ పాలిచ్చే వారు డాక్టర్ సలహాతో విటమిన్ డి సప్లిమెంట్స్ తీసుకోవడం ముఖ్యం.

కానీ, ఎక్కువగా సప్లిమెంట్స్ తీసుకోవడం వల్ల శరీరంలో కాల్షియం ఎక్కువగా పేరుకుపోతుంది. ఇది ఎముకలని బలహీనపరుస్తుంది, మూత్రపిండాలు, గుండెను దెబ్బతీస్తుంది.

**ఎంత తీసుకోవాలంటే..** సంవత్సరాల వయస్సు నుండి పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే స్త్రీలు సహా పెద్దలు, విటమిన్ డి లోపం ఉన్నవారికి రోజుకి 10 మైక్రోగ్రాముల విటమిన్ డి అవసరం. 1 సంవత్సరముల వయస్సు వరకు పిల్లలకు రోజుకు 8.5 నుండి 10 మైక్రోగ్రాముల విటమిన్ డి అవసరమని హెల్త్ బాడీ చెబుతోంది.

# ఢిల్లీ జగన్ ధర్నాలో విశాఖ మేయర్



న్యూఢిల్లీ: దేశ రాజధాని న్యూ ఢిల్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి విశాఖ నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరయ్యారు. ఏపీలో కూటమి పార్టీలు చేస్తున్న ధ్వంసరచనకు నిరసనగా జగన్ అధ్యక్షతన బుధవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్న విషయం తెల్సిందే. కార్యక్రమంలో భాగంగా మేయర్ దంపతులు హరి వెంకట కుమారి, శ్రీనివాస్ (వైసీపీ సీనియర్ నేత) సహా పలువురు పార్టీ నేతలు ఢిల్లీ వెళ్లారు. అక్కడి వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ను మర్యాద పూర్వకంగా కలుసుకుని కార్యచరణపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

## విఎంఆర్డీఏ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన విల్లూరి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విఎంఆర్డీఏ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన కేఎస్ విశ్వనాధన్ కు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి బుధవారం కమిషనర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నిజాయతీ నిబద్ధత కలిగిన అధికారి అని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నపుడు వెంకటేశ్వరమెట్ట దేవాలయ భూముల సర్వే నంబర్ 1450 విషయంలో అయన పనితీరును దగ్గరినుంచి పరిశీలించానని, పారదర్శకంగా విచారణ జరిపి భాదితులకు భరోసాఇచ్చిన యువఅధికారి కేఎస్ విశ్వనాథన్ అని ఈ సందర్భంగా చక్రవర్తి గుర్తుచేసుకున్నారు.

## విద్యార్థుల భవిత కు పునాది ప్రాథమిక తరగతులే - ఎంఈఓ-1 ఎం. శివరాణి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల భవిష్యత్ కు పునాది వేసేవి ప్రాథమిక తరగతులే అని భీమిలి మండల విద్యాశాఖాధికారిణి -1 ఎం శివరాణి అన్నారు. విద్యావారోత్సవాల్లో( శిక్ష - సప్తహ్) భాగం గా రెండవ రోజు ఆమె స్థానిక తగరపువలస పరిధి బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యాస సామాగ్రిని పరశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితం లో ప్రాథమిక దశ అయిన 1వ తరగతి నుండే వారి భవితకు పునాదులు ఏర్పడతాయని, దీని ద్వారా వారి అభివృద్ధి సాధ్యపడుతుందని కావున ప్రాథమిక తరగతుల్లో బోధించే ఉపాధ్యాయిలు అంకితభావం, ప్రత్యేక శ్రద్ధ తో విద్యా బోధనచేసి విద్యార్థులను ఉన్నతులు గా తీర్చి దిద్దాలని కోరారు. కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, ఉపాధ్యాయులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం చిప్పాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రకృతి వైపరీత్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది.జాతీయ విపత్తుల నివారణ దళం(ఎన్ డి ఆర్ ఎఫ్ ) ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాలు అయిన వరదలు, భూకంపాలు, తుఫానులు వంటివి సంభవిస్తే ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టాలి, ప్రాణాపాయ స్థితి నుండి రక్షించుకోవాలో విద్యార్థులకు వివరించారు. అలాగే కొన్ని కృత్యాలను చేసి చూపించారు. కార్యక్రమం లో ఎన్ డి ఆర్ ఎఫ్(10 వ బెటలియాన్ ) టీమ్ కమాండర్,విశాఖ రీజియన్ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు, వి ఆర్ ఓ శ్యామల రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం వి టి రత్నం,ఉపాధ్యాయులు రేఖ అప్పారావు,ఎస్ విజయ్ కుమార్,సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రా నాశనాన్ని కోరుకుంటున్న సైకో జగన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇప్పటికే గత ఐదేళ్లుగా జగన్ చేసిన అప్పులకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలం అయిందని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ చిన్న రెహమాన్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్ రెడ్డి చేసిన అప్పులకు ప్రతిరోజు సుమారు 350 కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తుందని పేర్కొన్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుంటుపడిన పరిపాలనను దేశంలో ఉన్న మేధావుల సహాయ సహకారాలతో రాష్ట్ర భవిష్యత్తు చక్కదిద్దడానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రయాస పడుతుందన్నారు. ఇలాంటి జటిల సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తన కుటిల సైకో చేష్టలతో రాష్ట్ర అభివృద్ధి జరగకుండా ఆటంకం కలిగించడానికి ప్రయాసలు పడుతున్న జగన్ నిర్ణయాలు క్షమించరానివి అని పేర్కొన్నారు. రాష్ట్రానికి, రాష్ట్ర రాజధాని అమరావతికి ఐటి కంపెనీలు విదేశీ పరిశ్రమలు ప్రపంచ స్థాయి కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి మన రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రాకుండా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి జగన్ దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు ధర్నాలు పేరుతో భయానక పరిస్థితులు సృష్టించడానికి ఈ డిల్లి యాత్ర అని ఆరోపించారు. తన తో పాటు డిల్లి కి ఆంధ్రప్రదేశ్ నుండి గూండాలు, రౌడీషీటర్లు, క్రిమినల్స్ తీసుకుని వెల్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అరాచక శక్తులు తో చేతులు కలిపి ఈ పన్నాగాని సైకో జగన్ పన్నుతున్నాడని ఆరోపించారు.చంద్రబాబు హయాంలో రాష్ట్రం, రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పూర్తయితే తన మనగడకు, వై.యస్.ఆర్. పార్టి చిరునామా లేకుండా పోతుందని అందోళన చెందుతున్నారు భయ పడుతున్నారని విమర్శించారు. గత ఏన్నికలలో రాష్ట్ర ప్రజలు వై.యస్.ఆర్. పార్టిని చీదరించుకొని చీకొట్టిన వై.యస్.ఆర్. పార్టి శాడిష్టు నాయకులు ఇచ్చే ప్రకటణలు ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర శ్రేయస్సు, ప్రజా శ్రేయస్సు ఆలోచించకుండా రాష్ట్ర నాశనాన్ని కోరుకుంటున్న జగన్ కి కాలం సమాధానం చెబుతుందని చిన్న రెహమాన్ పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ హర్షం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లోక్ సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ పై నజీర్ స్పందిస్తూ అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు కేటాయించడంతో పాటు రానున్న రోజుల్లో ఏపీకి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కట్టుబడి ఉందని ప్రకటించి రాష్ట్ర ప్రజల్లో ఆనందం నింపారన్నారు. ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి వనరులను తీసుకొచ్చేలా కేంద్రం గ్యారంటీ ఇస్తామని ఆర్థికశాఖ మంత్రి ప్రకటించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుంద న్నారు.గత ప్రభుత్వ పెద్దలు మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేశారని నజీర్ ధ్వజమెత్తారు. బడ్జెట్ రూపకల్పనలో వాస్తవికతకు పెద్దపీట వేశారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని బడ్జెట్ లో ప్రకటించడంతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు అందిస్తామని నిర్మల సీతారామన్ ప్రకటించడం పట్ల నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ మణి భూషణ్ దర్శకత్వం లో " భారతీయత ...చేనేత ...! " ఫిలిం టైటిల్ ఆవిష్కరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి నిర్వహణలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక ఛానల్ టీవీ టూరిజం వారి నిర్మాణం లో ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి స్వీయ రచన దర్శకత్వం లో ఆగష్టు 7న జరగబోయే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పొందూరు ఖాదీపై తీయబోయే వీడియో చిత్రం యొక్క టైటిల్ " " భారతీయత ...చేనేత ...! " - ఇండియన్ డిగ్నిటీ అనే ఉపశీర్షిక తో ఆవిష్కరణ టీవీ టూరిజం అడ్మిన్ ఆఫీస్ లో ప్రముఖుల సమక్షం లో డాక్టర్ మణి భూషణ్ చేతులమీదుగా విడుదల చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో చైతన్యం రగిలించడమే కాక స్వదేశీ వస్తు ఉద్యమంలో కూడా చేనేత వస్త్ర ఉత్పత్తి కీలక పాత్ర పోషించిందన్నారు. మహాత్మా గాంధీని ఎంతగానో ప్రభావితం చేసిన పొందూరు ఖాదీ వస్త్రాలు శ్రీకాకుళంనకు 25కి.మీ.ల దూరంలోని పొందూరు గ్రామంలో తయారు కాబడి నేటికీ ప్రసిద్ధి పొందుతున్నాయన్నారు. అందులో భాగంగా భారతీయ చరిత్ర లో చేనేత యొక్క ప్రాధాన్యతకు గుర్తింపుగా 2015 నుంచి ప్రతి ఏటా ఆగష్టు 7న జాతీయ చేనేత దినోత్సవం రాష్ట్ర స్థాయి లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని , చేనేత పరిశ్రమ లో జరిగే విశేషాలను ఒక డాక్యూమెంటరీ రూపం లో ప్రపంచ ప్రజలకు అవగాహన కలిగేలా రూపొందిస్తున్నామని, ఈ షూటింగ్ పొందూరులో ఖాదీ చేనేత కార్మికుల మధ్య వారి సహాయ సహకారాలతో ఖాదీ ఉపయోగించి చేస్తున్న నూతన వస్త్రాలు వాటి ఉపయోగాలు భవిష్యత్తు తరాలకు అందేలా ఒక చక్కని లఘు చిత్రం ఆవిష్కరిస్తున్నామని , కచ్చితంగా " భారతీయత ...చేనేత ...! " - ఇండియన్ డిగ్నిటీ , ఈ చిత్రం అందరి మన్ననలు పొందుతూ, నాకు మరో రాష్ట్ర స్థాయి అవార్డు తెచ్చే చిత్రం అవుతుంది అని ఆకాక్షించారు .

ఈ కార్యక్రమం లో సీఈఓ సీత రామ స్వామి , ఎడిటర్ నీరజ భూషణ్ , హీరో ప్రొడ్యూసర్ ఆదిత్యభూషణ్ , కెమెరా కిషోర్ సంస్థ సభ్యులు హాజరయ్యి డాక్టర్ మణి భూషణ్ గారికి శు భాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాంధ్రకు మరింత అన్యాయం చేసే కేంద్ర బడ్జెట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర ఆర్థికమంత్రి నిన్న తన బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పేరు పలుసార్లు ప్రస్తావించారు కానీ నిధులు కేటాయింపు నిరాశ కలిగించింది. చెప్పిన మాటల్లో కూడా స్పష్టత లేకుండా ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర ప్రజల్ని మోసగించడానికి కేంద్రం ప్రయత్నించింది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది.

రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతున్నా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విరమిస్తున్నట్లు హామీ ఏదీ లేదు. దీనికి తోడు ప్రభుత్వ సంస్థల వాటాల అమ్మకం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎన్నాళ్ల నుండో ఊరిస్తున్న రైల్వే జోన్, మెట్రో రైల్, విద్యా సంస్థల నిర్మాణం, గిరిజన, పెట్రో యూనివర్సిటీలు వంటి అంశాల మాటే లేదు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పేకేజి ఎంత ఇస్తారో చెప్పనే లేదు. ఆంధ్రప్రదేశ్‌పై మాటలు ఘనం - నిధులు స్వల్పం అన్నచందంగా ఉంది.. ఎన్నికలనంతరం ఆంధ్రప్రదేశ్‌కి ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని, భారీగా నిధులు వస్తాయని, విభజన చట్టంలోని అన్ని అంశాలు అమలుకు నిధులు కేటాయిస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైంది.

రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకు ద్వారా అప్పులు ఇప్పిస్తామని మంత్రి పేర్కొనటం వల్ల రాష్ట్రానికి, రాజధానికి మేలు జరగదు. సరికదా షరతులలోనికి, మరింత అప్పుల ఆర్థిక సంక్షోభంలోకి రాష్ట్రం నెట్టబడుతుంది. పోలవరం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విభజన హామీల అమలు కట్టుబడి ఉంటామని చెప్పారే తప్ప వాటికి నిధుల ప్రస్తావన లేదు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైన ఒత్తిడి తేవాలి. బడ్జెట్ మాటల గారడీ ఉచ్చులో పడిపోకుండా స్పష్టమైన నిధులు సాధించాలి.

## కేంద్ర బడ్జెట్ పై ఏ ఎస్ అర్ జిల్లా బీజేపీ ప్రధానకార్యద్దర్శి శ్రీ సల్ల రామకృష్ణ హర్షం



పాడేరు, విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిజెపిప్రభుత్వం మధ్యతర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అమరావతికి రూ.15వేల కోట్ల ప్రత్యేక సాయం ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి మాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు పోలవరానికి పెద్దపీట త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషిచేయడం పై అభినందనలుతెలిపారు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విశాఖ- చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్ బెంగళూరు కారిడార్లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు శ్రీ సల్ల రామకృష్ణ ఏ ఎస్ అర్ బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ.

## కళాభారాతిలో ఈనెల 26, 27,28 మూడు రోజుల హరికధ ఉత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ మ్యూజికల్ డాన్స్ అకాడమీ కళాభారతి గత 39 సంవత్సరాలనుండి సంగీతం, నృత్యం, నాటకం, హరికథ, బుర్రకథ, తోలుబొమ్మలాట, జానపద నృత్యాలు, లలిత సంగీతం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. పూర్వ కాలంలో హరికథలు, బుర్రకథలు,నాటకాలు, ద్వారా చక్కటి సందేశాలని అందిస్తూ ఎంతోమంది కళాకారులు ప్రదర్శనలు ఇస్తూండేవారు.

హరికథకి ఆద్యులు శ్రీఅజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు గారు విజయనగర వాస్తవ్యులు వారు చేసిన కృషి అనంతం. హరికథా పితామహుడు అయిన ఆదిభట్ల నారాయణదాసు గారిని తలుచుకుంటూ కళా భారతిలో జూలై 26, 27,28 మూడు రోజులు పాటు హరికథ ఉత్సవాలు రోజూ సాయంత్రం 6:30 కు హరికథ జరుపుతున్నాం.

మొదటిరోజు 'శ్రీకృష్ణరాయబారం'' హరికథ, రెండో రోజు ''పురందరదాసు చరిత్ర'', మూడవరోజు ''భక్త మార్కండేయ'' హరికథ ఏర్పాటు చేసేము . ఈ మూడు రోజుల కూడా శ్రీమతి మొగిలిచర్ల నాగమణి భాగవతారని తెనాలి, శ్రీమాన్ పి నారాయణచార్యుల భాగవతాలు నెల్లూరు, శ్రీమతి వేగవతి భారతారిణి ఒంగోలు వీరు ముగ్గురు మూడు రోజులు మూడు కథలు చెప్పబోతున్నారు. వీరికి వైలెన్ పై శ్రీ దక్షిణామూర్తి విజయవాడ వాస్తవ్యులు అలాగే మృదంగంపై హనుమంతరావు తాడేపల్లిగూడెం సహకరించబోతున్నారు.

ఈ మూడు రోజులు హరికథలకి అందరూ ఆహ్వానితులే హరికథ అనంతరం చక్కటి ప్రసాదాలు కూడా అందరికీ వితరణ చేసి భక్తి భావంతో ఇంటికి వెళ్ళేటట్టుగా ఏర్పాటు చేయడమైనది. ముఖ్యంగా పెద్దవాళ్లే కాకుండా చిన్న వాళ్ళను కూడా తీసుకువచ్చి ఈ హరికథ సాంప్రదాయాన్ని వాళ్లకు కూడా అర్థమయ్యేటట్టు చెప్పాలని మనవి చేస్తూ అందరూ రండి ఆనందించండి ఆస్వాదించండి కళలని ప్రోత్సహించండి.

# వరి పొలాలు సందర్శన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మండలంలోని తాటితూరు, టి నగరపాలెం గ్రామాలలో వరి పొలాలను వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ ,భీమిలి మండల అధికారిణి శివకోమలి మంగళవారం సందర్శించారు. ప్రస్తుతం అల్పపీడనం వలన కురుస్తున్న అధిక వర్షాల వలన వరి నారు మడుల స్థితి గతులు తెలుసుకోవడానికి, వరి గ్రామాల్లో ఎక్కువగా ఈ సీజన్ లో వరి బీపీటీ 5204 ,( సాంబ మసూరి ), ఎంటియు 1121, ( శ్రీధృతి ), సంపద స్వర్ణ రకాలను ఉన్నట్టు గమనించారు. జూలైలో విత్తిన పొలాలు నారుమడి దశలో ఉన్నాయని, వర్షాలకు నారుమడిలో విత్తనం చల్లిన 2-3 రోజుల వయసులో 3 రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుందని వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలని వారు రైతులకు తెలియజేసారు.విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉన్న దృష్ట్యా మునిగిన నారు మడి లో నుండి నీరు 5 రోజుల లోపు పూర్తిగా బయటకు తీసి వేసిన తర్వాత, 5 సెంటుల నారుమడికి 1 కిలో యూరియా, 1 కిలో పొటాష్ వేసుకోవాలని,మరియు 2 గ్రా కార్బెన్డిజిమ్,మాంకోజెబ్ పిచికారీ చేయాలనీ సూచించారు.నారు మడులలో సూక్ష్మ పోషకాల లోపాలుఅయిన ఆకులు పత్ర హరితం లోపించి తెల్లగా పాలిపోయినట్టు గమనించి దీనిని ఐరన్ లోపం గా గుర్తించి 12% ఈడిటిఏ ఫెర్రస్ లేదా 2 గ్రాముల ఫార్ములా - 4 ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలనీ మరియు ఆకులు మీద జింక్ లోపాన్ని గమనించి లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణం ని పిచికారీ చేయాలనీ తెలిపిరి. కార్యక్రమంలో ఐఏఎల్ వ్యవసాయాధికారి శ్రీకాంత్, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది స్వాతి, . కృపామణి తదితరులు పాల్గొన్నారు.

# రైలు సర్వీస్ రద్దు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రైలు నెం.22842 - తాంబరం - సంత్రాగచ్చి అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ 24.07.2024న తాంబరం నుండి 07:15 గంటలకు బయలుదేరుతుంది, జత చేసే రైలు ఆలస్యంగా నడుస్తున్నందున రద్దు చేయబడింది.

రైలు రీషెడ్యూలింగ్:

1.రైలు నెం 12864 ఎస్ఎంవి బెంగళూరు - హౌరా ఎక్స్‌ప్రెస్ ఎస్ఎంవి బెంగళూరు నుండి 24.07.2024 10:35 గంటలకు బదులుగా 24.07.2024 14:00 గంటలకు బయల్దేరడానికి రీషెడ్యూల్ చేయబడింది (ఆపరేషన్ కారణాల వల్ల 03 గంటలు 25 నిమిషాలకు రీషెడ్యూల్ చేయండి).

2.రైలు నెం.07222 సంత్రాగచ్చి-సికింద్రాబాద్ స్పెషల్ 24.07.2024న 12:20 గంటలకు బదులుగా సంత్రాగచ్చి నుండి 20:00 గంటలకు బయలుదేరేలా రీషెడ్యూల్ చేయబడింది. (07 గంటల 40 నిమిషాలు రీషెడ్యూల్ చేయండి) లింక్ రైలు ఆలస్యంగా నడుస్తున్నందున.

ప్రజలు మార్పులను గమనించాలని కోరారు. జరిగిన అసౌకర్యానికి ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు.

## కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఈయడం హర్షణీయం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్థానం కల్పిస్తూ నిధుల కేటాయింపులు జరిగడం హర్షించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. స్థానికం గా విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలకు అనుగుణంగా కేంద్రం రాష్ట్రానికి నిధులు కేటాయించిందని దీనిలో భాగం గా ప్రస్తుత ఏడాదికి రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సాయం కింద 15 వేల కోట్ల రూపాయలను ప్రకటించడం హర్షించవలసిన విషయమని, అదేవిదంగా రాజధాని అమరావతి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అంచెలంచెలుగా ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం అంధ్రప్రదేశ్ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడమే అని ఆయన పేర్కొన్నారు.ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం సహకరించడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు. పాలన మార్పు కోరిన ప్రజల ఆశయాలకు అనుగుణం గా కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో సముద్ర తీర ప్రాంతానికి సంబంధించి తీర ప్రాంత నియంత్రణ జోన్ (సి ఆర్ జెడ్) నోటిఫికేషన్ ప్రకారం డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సి జడ్ ఎంపీ)-2019 అమలుకు సంబంధించి వివిధ అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీపీ సిబి సి ఆర్ జెడ్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సి జెడ్ ఎమ్ పి)-2019 పై అవగాహన కలిగించారు. అదే విధంగా వివిధ సంఘాల నాయకులతో చర్చించి వారి వారి అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్2019 అమలు చేయడం పట్ల వివిధ సంఘాల నాయకులు తెలియజేసిన అంశాలను పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రజా సంఘాల నాయకుల నుండి వినతి పత్రాలను కలెక్టరు స్వీకరించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, టూరిజం అధికారులు, జెడ్.పి.టి.సి., ఎమ్.పి.టి.సిలు., సర్పంచ్ లు, వివిధ మత్స్యకార సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతు సంఘం నాయకులు, ఎన్.జి.ఓ. నాయకులు, ఇతర సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్కి పంచాయితీ లో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి



అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఈరోజు బస్కి పంచాయితీ కొర్రాగుడ కంజరితోట బరెంగి బంద గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది ప్రతి గ్రామంలో తలనొప్పి కడుపు నొప్పి చలిజ్వరాలతో బాదపడుతున్నారు సీజనాల్ వ్యాధులతో అనేక మంది గిరిజనులు చనిపోతున్నారు. ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరికి రక్త పరిక్షలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.బరెంగిబంద ట్రాబల్ వెల్ఫేర్ పాఠశాల 20 సంవత్సరాలు కావస్తున్న ఈ భవనం వర్ష కాలం లో కారుతుంది విద్యార్థులు నేలమీద కూర్చుని చదువుకోలేక పోతున్నారు 26 మంది విద్యార్థులు ఉన్నారు ఈ పాఠశాల కు నూతన భవనం మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. నీరు సమస్య తీవ్రంగా ఉంది మరుగుదొడ్లు కి రన్నింగ్ వాటర్ లేదు వంట శాల లేదు ఈరకమైన సమస్యలు తో విద్యార్థులు ఎదుర్కొంటు చదువులు సాగిస్తున్నారు కిల్లోగుడ గ్రామంనండి వాగు వంకలు దాటి పాఠశాల కి చేరుకోవాలి పిల్లలు ఇంటికి వచ్చె వరకు తల్లి దండ్రులు బిక్కు బిక్కు మని ఎదురు చూస్తుఉంటున్నారు.అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని వాపోతున్నారు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు , జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో, ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామం, అల్లూరి పార్కు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రొంపుల ఘాటి నుండి కే.డీ.పేట వైపు వచ్చే మార్గంలో స్కూటీ వాహనం పై వస్తున్న వ్యక్తి పోలీసుల ను చూసి తన వాహనాన్ని విడిచిపెట్టి తప్పించుకుని పారిపోయాడు. అనంతరం వాహనాన్ని తనిఖీ చేయగా బ్యాగ్ లో 4 కేజీల గంజాయి పట్టుబడింది. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని, వాహనాన్ని కృష్ణదేవిపేట పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఎరుకన్నపాలెం చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, గూడెం కొత్త వీధి నుండి గంజాయి కొనుగోలు చేసి వస్తుండగా, పోలీసులను చూసి తప్పించుకుని క్రమంలో ఒక వ్యక్తి పారిపోగా, 2 కేజీలు గంజాయితో బాలుడు పట్టుబడ్డాడు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని గొలుగొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సబ్బవరం మండలం, పెదనాయుడుపాలెం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు రైడ్ చేసి, ఒక కేసు నమోదు చేసి, 5 గురు నిందితులను అరెస్టు చేసి, .10,040 రూపాయలు నగదు ను సబ్బవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 31 కేసులు నమోదు చేశారు.హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 245 కేసులు నమోదు చేశారుమద్యం సేవించి వాహనాలు నడిపిన 6 గురుపై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 314 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా 82,460 రూపాయలు విధించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 6 కేసులు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, 2,400 లీటర్ల బెల్లం పిలుపును ధ్వంసం చేసిన పోలీసులు.

జిల్లా ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాల నునియంత్రించాలని,

ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి,వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు, నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



## శీతోష్ణస్థితి వేడెక్కకుండా యువత కృషి చెయ్యాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శీతోష్ణస్థితి వేడెక్కకుండా యువత కృషి చెయ్యాలి అని భారత ప్రజారోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ఎం వివి మురళీ మోహన్ కోరారు. ఎం విపి కాలనీ లోని సమత డిగ్రీ కళాశాలలో బుధవారం ఒడిస్సా కు చెందిన వ్యాస్ సంస్థ నేతృత్వంలో ,ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సహకారంతో క్లైమేట్ యూత్ అవేర్నెస్ వర్క్ షాప్ లో ఆయన ఔషధ వనంలో మొక్కలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. సమస్త జీవవైవిధ్యాన్ని పరిరక్షణకు కృషి చెయ్యాలి అని కోరారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే, ఒత్తిడికి దూరంగా జీవించాలంటే ప్రకృతి ఆధారిత పంటలు పండించిన ఆహారాన్నే ఆరగించాలన్నారు. ప్రతి వర్షపు చుక్కనూ ఒడిసి పట్టి భూగర్భంలోనికి ఇంకేలా చూడాలని కోరారు.

సంస్థ డైరెక్టర్ శ్రీనువాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం తమ విద్యా సంస్థలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహించుతున్నామన్నారు. శీతోష్ణస్థితి వేడెక్కకుండా యువత కృషి చెయ్యాలి అని తాము పలు కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఔషధ గుణాలు కలిగిన మొక్కల పార్క్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ అనేక సంస్థలతో కలిసి పనిచేయడం జరుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి సస్టైనబుల్ రిజిలియన్స్ యూనిట్ ప్రతినిధి వివేక్ మాట్లాడుతూ మన నగరాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రస్తుత పర్యావరణ పరిస్థితి ని అర్థం చేసుకోవాలి అని కోరారు. జి విఎంసి లో క్లైమేట్ యూనిట్, ఎయిర్ మోనటరింగ్ యూనిట్ ఇలా చాలా విభాగాలు పని చేస్తున్నాయని వివరించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న హేమలత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. రేపటి తరాలు జీవించాలంటే శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చెయ్యాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో , టీచింగ్ ఫ్యాకల్టీ రాజా ప్రవీణ, కోటేశ్వరరావు, వ్యాస్ సంస్థ కో ఆర్డినేటర్ జె. రాజేశ్వరి, ఎస్ ఆర్ యు జి వి ఎం సి ప్రతినిధి దివ్య, పర్యావరణ కన్సల్టెంట్ జెవి రత్నం, పలువురు విద్యార్థులు మాట్లాడారు.

## సబ్బవరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దీపిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పి ఎం.దీపిక సబ్బవరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. స్టేషన్ రిసెప్షన్ పుస్తకం మెయింటైన్ చేయాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.

తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు, అక్రమ రవాణా కారకులైన ప్రధాన వ్యక్తులను గుర్తించి, అరెస్టు చేయాలన్నారు. స్టేషను పరిధిలో గతంలో పట్టుబడిన గంజాయి కేసుల సీడీ ఫైల్స్ మరియు తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని సూచనలు ఇచ్చారు.విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్ర ణకు, రోడ్డు ప్రమాదాల నివారించేం దుకు పటిష్ట చర్యలు తీసుకోవాల న్నారు.జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ,

సబ్బవరం ఇన్స్పెక్టర్ పి.రమణ మరియు స్టేషన్ సిబ్బంది హాజరు గా ఉన్నారు.



## అరకు వేలి ఏరియా ఆసుపత్రిలో సికిల్ సెల్ ఎనిమియా జబ్బుతో విద్యార్థి మృతి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకులోయ మండలంలో సికిల్ సెల్ ఎనీమియా జబ్బుతో మాస్ లాజర్ (12) మరణించారు లాజర్ తండ్రి విశ్వనాథ్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కిండంగి రామారావు డిమాండ్ చేశారు.

డుంబ్రిగూడ మండలం సొవ్వ పంచాయతీ సొవదేముడువలస స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మాచ్ లాజర్ సికిల్ సెల్ ఎనిమియా జబ్బుతో అరకు వెల్లి ఏరియా ఆసుపత్రిలో ఈరోజు చికిత్స పొందుతూ చనిపోయారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. పాడేరు ఐటిడిఏ పరిధి లో ఉన్నా ఆశ్రమ పాఠశాల లో అనేకమంది సికిల్ సెల్ ఎనిమియా జబ్బుతో అనేక ఇబ్బందులు పడుతూన్నారు.సికిల్ సెల్ ఎనిమియా జబ్బుతో బాధపడుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక మెనూ ఏర్పాటు చేసి వారి ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము సరైన పౌష్టిక ఆహారం లేక ఆదివాసి గిరిజన విద్యార్థుల సికిల్ సెలెమియా జబ్బుతో రక్తహీనత సమస్య తో ఇతర అనారోగ్యంతో అనేకమంది విద్యార్థులు ఇదే మాదిరిగా ప్రాణాలు గాలికి కలిసిపోతున్నాయి.

అన్ని ఆశ్రమ పాఠశాలల్లో కళాశాలలో మంచినీరు సమస్య పరిష్కారం చేసి త్రాగడానికి వేడి నీరు అందుబాటులోకి తీసుకురావాలి. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్ల ను వెంటనే రెవెన్యూవల్ చేయాలి. హెల్త్ వాలంటరీలను తొలగించినప్పటి నుండి విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించలేని పరిస్థితి ఏర్పడింది. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుంది. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఐటిడిఎ )ద్వారా ఆదివాసి గిరిజన బిడ్డలకు ఎటువంటి సౌకర్యాలు అదనంగా ఇచ్చిన పరిస్థితి ఈరోజు వరకు లేదు వెంటనే ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్ ఎనిమియా వంటి జబ్బులతో బాధపడుతున్న వారితో పాటు ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్యం బాధ్యత ఐటిడిఏ అధికారులు ప్రభుత్వం చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.

వివిధ కారణాలతో విద్యార్థులు మరణాలు పెరుగుతున్నాయి. విద్యార్థిని విద్యార్థులు మరణాలు అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రామారావు డిమాండ్ చేశారు.

## గ్రేటర్ కమిషనర్ కు గంట్ల అభినందనలు

### సింహాద్రి నాధుడు జ్ఞాపిక శేషవస్త్రము



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి. సంపత్ కుమార్ ను బుధవారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కమిషనర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగానే కమిషనర్ కు పుష్ప గుచ్ఛంతోపాటు శేష వస్త్రం తో సత్కరించారు..సింహాద్రినాధుని జ్ఞాపిక అందజేసి ఆలయం విశిష్ట తను వివరించారు.ఈ సందర్భంగానే విశాఖ నగరానికి సంబంధించిన అంశాలపై కమిషనర్ తో చర్చించారు.నగరాభివృద్ధి కి సంబందించి అందరి సహకారం తో ముందుకు సాగుతామని కమిషనర్ చెప్పారు.. కార్యక్రమం లో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు... సిద్దు..తదితరులు పాల్గొన్నారు.

## 10టీవీ బ్యూరో చీఫ్ జార్జికి జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం

### అభినందించిన వైస్ చాన్సలర్ శశిభూషణరావు, పరిశోధక విద్యార్థులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రా యూనివర్శిటీ జర్నలిజం విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి, 10 టీవీ బ్యూరో చీఫ్ భూపతి జార్జి ఫెర్నాండేజ్ కు విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ పర్యవేక్షణలో సమాచార హక్కు చట్టం- పత్రికల పాత్ర - మీడియా ప్రచురించిన కథనాలు అనే అంశంపై జార్జి ఫెర్నాండేజ్ పరిశోధనలు చేసారు. జార్జి చేసిన పరిశోధన ఫలితాలను పరిశీలించి డాక్టరేట్ ప్రదానం చేసారు. ప్రొ. చల్లా రామకృష్ణ చేతుల మీదుగా బుధవారం జార్జికి డాక్టరేట్ ను అందచేసారు. అనంతరం జర్నలిజంలో డాక్టరేట్ అందుకున్న జార్జ్ ను ఆంధ్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొ. శశిభూషణరావు, పరిశోధక విద్యార్థులు, వీసీ అభినందించారు.

## జివిఎంసి 4వ జోన్ లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలలోని పలు దుఖాణాలకు, అంబేద్కర్ కళ్యాణ మండపం, రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు, ఎస్.వి.పి (పూర్ణ) మార్కెట్ ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు పత్రికా ప్రకటన ద్వారా బుధవారం తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 30-07-2024 న (మంగళవారం) ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## మంత్రి కొండపల్లిని కలిసిన మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం: రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు బుధవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి కార్యాలయం ఉన్న 5 వ బ్లాక్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించారు.

## జనసేనలో చేరిన వైసీపీ నాయకుడు మహేష్



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గం సేమునాపల్లి గ్రామంకు చెందిన సీనియర్ వైస్సార్సీపీ నాయకులు, నియోజకవర్గ వైస్సార్సీపీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు తెలుగుచెర్ల మహేష్ జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు సమక్షంలో బుధవారం జనసేనలో పార్టీలో చేరారు. పదవులకోసం అధికారం కోసం కాకుండా గ్రామ అభివృద్ధి కోసం జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన అన్నారు.

## విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం




**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం శ్రీ స్వయంభూ గౌరీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం జిల్లా అందత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ సహకారంతో, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనది. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 100 మంది నేత్ర రోగులను పరీక్షలు చేయగా వారిలో 18 మందిని నేత్ర శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు.

## రామునికి సామూహిక హారతి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలంలోని మైచర్లపాలెంలో గ్రామస్తులు గణపతి సహిత మహాలక్ష్మి, శ్రీ సీతారాములువారికి రాత్రి సామూహిక హారతి అందజేశారు. వ్యాసపూర్ణిమ సందర్భంగా సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామునికి పురుష సూక్త విధానంలో యధావిధిగా ప్రత్యేక అర్చన, అభిషేకములు జరిపించిన అనంతరం సంపూర్ణ సామూహిక పౌర్ణమి హారతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూరె మాణిక్యం, ఆలయ ప్రధాన అర్చకులు పారుపూడి వెంకట సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం తూర్పు నియోజక వర్గం 23 వార్డు మద్దిలపాలెం ఆర్టీసి డిపోలో హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం డిఎల్ఎస్ఎ అధ్వర్యంలో జరిగింది. ఉద్యోగాలు వారి భద్రత , వారి కుటుంబం భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని హెల్మెట్ వాడకాన్ని తప్పనిసరిగా పాటించాలి అని సెక్రటరీ ఎం.వి.శేషమ్మ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ప్లాపస్ చైర్మన్ వల్లభ నాయుడు , RTC DyCTM జి. సత్యనారాయణ , మద్దిలపాలెం డిపో మేనేజర్ ఎస్ .అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహాలు, శివుడి లింగం ఒకే చోట ఉండడం ఈ గుడి ప్రత్యేకత



అడవిమార్గాన నివసించే ప్రజలకు దారి తెలియని సమయంలో సునాయాసంగా దారి చూపించే భగవంతుడే ఈ ఈశ్వరుడని ఆ నాటి భక్తుల విశ్వాసం. అందుకే ఈ ఆలయానికి శ్రీ మార్గసాహేశ్వర స్వామి ఆలయంగా పేరొందినది. ఈ ఆలయంలో ఒక ప్రత్యేకత కూడ ఉన్నది. ఇలాంటి ప్రత్యేకత మరో ఏ ఆలయంలో లేదని భక్తులు చెబుతున్నారు. నవగ్రహాలు, శివుడి లింగం ఒకే చోట ఉండటం ఇక్కడ ప్రధాన ప్రత్యేకతని భక్తులు కొనియాడుతున్నారు. అరుదైన మహిమ గల చరిత్ర:ప్రధానంగా దేవాలయాలు ఉన్న చోట దేవ మూలలో నవగ్రహాలు ఉండటం చాలా చోట్ల గమనించి ఉంటాం అదే విధంగా చూసింటాం లేకుంటే వాస్తు కోసం ఆలయంలో ఏదో ఒక మూలన ఉండటం చూస్తుంటాం.

నవగ్రహాలు ఉన్న చోట వినాయకుడు విగ్రహం ఉండటం అది విధితమే. కానీ చిత్తూరు జిల్లాలోని బైరెడ్డిపల్లి మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో శివలింగం ,నవగ్రహాలు ఒకే చోట ఉన్నాయి. దైవ దర్శనం కోసం ఈ ఆలయానికి వచ్చిన భక్తులు చూసి అవాక్కయ్యారు..ఎక్కడ లేని వింత ఇక్కడ చోటుచేసుకుందని అనుకుంటున్నారు. ఇక్కడి మహిమ ఏందంటే,ఈ ఆలయంలో పెళ్లిళ్లు చేసుకొన్న కుటుంబాలు సుఖసంతోషాలతో, చీకు చింతా లేకుండా ఉంటారని స్థానిక గ్రామాల భక్తులు చెబుతు న్నారు..ఈ దేవుణ్ణి దర్శించుకొని ,స్మరిస్తే కచ్చితంగా ఉన్నత స్థానం అధిరోహించడం తథ్యంని ఆలయ ధర్మ కర్త శేఖర్ స్వామి లోకల్ 18 తో చెప్పుకొచ్చారు.

మరో మహిమ కూడ ఈ ఆలయంలో నెలకొన్నది.. ఆ మహిమే పంచలింగాలు శ్రీ మార్గా సాహేశ్వర స్వామి,మర్కథౌలి తూర్పు వైపు కొలువు తీరారు. వీరికి అభిముఖంగా పంచ లింగాలను ఆనాడు చోళుల పరిపాలన కాలంలో కుచ్ఛంగ చోళుడు నిర్మించిన ఆలయంగా ప్రాచీన ఆలయం చరిత్ర ఆనవాళ్ల చెబుతున్నాయి.అలయం ఎదుట పురాతనమైన చరిత్ర ఆనవాళ్లు కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నది. నేడు ఆలయంలో సోమవారం పూజలు, పెళ్లిళ్లు చాలా వైభవంగా జరుగు తున్నాయి. మనసులో తలుచుకొన్న ప్రతి కోరిక కూడా నెరవేరుతున్నది.

కొంత మంది దాతలు సహకరంతో దిన దిన అభివృద్ధి చెందుతున్నది. నేటి తరానికి చరిత్ర అన్న, చరిత్ర గాథాలన్న గుర్తుండేలా కొంత మంది దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడ ఉన్నటువంటి ధ్వజ స్థంభం పై అనాటి కళాకారులు చెక్కిన ప్రతిభ మహా అద్భుతం. నేటికీ చెక్కు చెదరకుండా ఆలయంలో భక్తులకు దర్శనమిస్తున్నది. వీటిని తిలకించ డానికి ఆంధ్ర,కర్ణాటక, తమిళనాడు నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఆలయం ఎదుట పెద్ద తులసి కోట కూడా ఉన్నది. దీన్ని పూజించడానికి ప్రతి, మంగళ,శుక్ర వారాల్లో భక్తులు వస్తుంటారు.

## ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి కృషి చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అవసరమైన సంపదను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో ఏ ప్రాంతాలలో పశుసంపద అధికంగా ఉంది, ప్రకృతి వ్యవసాయం పండించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు, ప్రకృతి వ్యవసాయం సాగుకు సానుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఎరువులు, రసాయనక మందులు వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం పండించే విధంగా కృషి చేయాలన్నారు. ఏ రకమైన ఎరువులు, రసాయనక మందులు వాడుకుండా ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పంటల ఉపయోగాలను ప్రజలకు తెలియాలన్నారు. కరపత్రాలు, పుస్తకాలు, వీడియోలు ద్వారా ప్రకృతి వ్యవసాయం సాగును పెంచేందుకు ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. చిరుధన్యాలు సాగు, ఉపయోగం కూడా ప్రచారం చేయాలని అయన పేర్కొన్నారు. ఆర్గానిక్ స్టాల్స్, ప్రాసెసింగ్ యూనిట్స్, ఎఫ్ బి ఎ ఉత్పత్తుల స్టాల్స్ లేదా ఇతర మార్గాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఉండాలని ఆయన అన్నారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వం స్థలాల్లో కిచెన్ గార్డెన్ సాగుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఐరన్ సమృద్ధిగా ఉన్న పంటలను సాగు చేయాలన్నారు. కౌలు రైతుల రుణ దరఖాస్తు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రైతు సమస్యలను తీర్చడానికి వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా వర్షాకాలానికి తగ్గట్టుగా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి వై సత్యం నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, ఇన్ ఛార్జ్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాధాకృష్ణ, నాబార్డ్ డి డి ఏం దినేష్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు, ఎన్జిఓ ప్రతినిధులు, ఏ పి సి ఎన్ ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు సమగ్ర ప్రణాళిక



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా యూ.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామం కోతకు గురవుతున్న సముద్ర తీర ప్రాంత రక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు.

బుధవారం కలెక్టరేట్ లో ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. డీఎఫ్ఓ ఎస్.భరణి, నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్-మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ (ఎన్.సీ.సీ.ఆర్) జాయింట్ సెక్రటరీ డా.రమణ మూర్తి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. నేమామం, ఉప్పాడ గ్రామాల్లో కోతకు గురవుతున్న సముద్ర తీర ప్రాంత, హోప్ ఐలాండ్ ప్రాముఖ్యత, ఫిషింగ్ హార్బర్, కాకినాడ సీపోర్ట్ కార్యకలాపాలు, మడ అడవుల పరిరక్షణ, గత నలభై ఏళ్లుగా కోతకు గురైన తీరప్రాంతం, ఇతర ప్రాంతాల్లో సముద్రతీరం రక్షణకు చేపట్టిన చర్యలు, కాకినాడ పోర్టు నుంచి ఉప్పాడ వరకు తీరప్రాంతానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాజెక్టులు వంటి అంశాలపై రెవిన్యూ, పంచాయతీ, రోడ్డు భవనాల, ఏపీఐఐసీ, కౌడా, సర్వే, మత్స్య, ఇరిగేషన్, చేనేత, టూరిజం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడేందుకు అవసరమైన ప్రణాళికలు రూపకల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి తీర ప్రాంతలో వివిధ శాఖల ద్వారా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, భవిష్యత్తు అవసరాలు, తీర ప్రాంతంలోని వివిధ వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన సూచనలు తెలియజేయాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

ఉప్పాడ సముద్రపు కోతకు గల కారణాలు, నివారణోపాయాలు, ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా రక్షణ చర్యలపై ఎన్.సీ.సీ.ఆర్ జాయింట్ సెక్రటరీ డా.రమణ మూర్తి, ఇతర బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, ఉపాధి శిక్షణ అధికారి జి శ్రీనివాసరావు, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కాంతు, జిల్లా మత్స్య శాఖాధికారి కరుణాకర్, ఏపీఐఐసీ జెడ్ఎం ఎం.రమణారెడ్డి, టూరిజం, కాలుష్య నియంత్రణ మండలి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమత డిగ్రీ కళాశాల డీన్ మరియు కరస్పాండెంట్ - డా. ఎస్. విజయ రవీంద్ర మేడమ్ పుట్టినరోజు సందర్భంగా అధ్యాపకులు మరియు సిబ్బంది అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు . శుభాకాంక్షలు తెలిపిన సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలియజేసి, వారి భవిష్యత్ కార్యకలాపాలకు శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

## మాకు న్యాయం చేయండి...

### టీడీపీ ప్రజాదర్బార్ కు పోటెత్తిన ప్రజలు



ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఇవాళ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో కలిసి రాష్ట్ర రెవిన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

వీటిల్లో అత్యధిక భాగం గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తమకు అన్యాయం జరిగిందంటూ వచ్చిన వినతులే ఉన్నాయి. తమ భూములను ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు, ముసలివారు పెద్ద సంఖ్యలో వచ్చి వినతులు ఇచ్చారు. అలాగే తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని మరికొంత మంది కోరారు.

గ్రామ సహాయకుల సంఘం ప్రతినిధులు మంత్రి అనగానిని కలిసి గత వైసీపీ ప్రభుత్వం తమకొస్తున్న డీఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని, తమకు న్యాయం చేయాలని కోరారు. విద్య, విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించి కూడా వినతులు వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని వినతులను స్వీకరించి శాఖల వారీగా విభజించి సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నేడు వచ్చిన అర్జీల్లో 90 శాతం వరకు భూములకు సంబంధించిన సమస్యల వినతులే ఉన్నాయి. వీటన్నింటికీ అధికారులకు పంపించి పరిష్కారం చూపిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అర్జీదారులకు హామీనిచ్చారు.

## మాజీ అగ్నివీరులకు 10 శాతం రిజర్వేషన్: కేంద్ర హెూంశాఖ

మాజీ అగ్నివీరులకు సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఎస్-ఎస్బీలలో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు వివిధ ర్యాంకులలో భర్తీ చేసుకోనున్నామని బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ బుధవారం ప్రకటించారు. వయో సడలింపు కూడా ఉంటుందని వెల్లడించారు. నాలుగేళ్ల అనుభవం, శిక్షణ పొందిన అగ్ని వీరులు భద్రతా బలగాలకు ఆదర్శవంతమైన అభ్యర్థులు అవుతారని హెూం మంత్రిత్వ శాఖ గుర్తించిన నేపథ్యంలో బీఎస్ఎఫ్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, హెూంమంత్రి అమిత్ షా మార్గనిర్దేశనంలో అగ్నీ వీరులకు రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించామని హెూం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. బీఎస్ఎఫ్ను మరింత బలోపేతం చేయాలని ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా లక్ష్యంగా నిర్దేశించుకున్నారని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించింది.

ఇక మాజీ అగ్నివీరులను చేర్చుకునేందుకు సీఐఎస్ఎఫ్ కూడా సిద్ధంగా ఉందంటూ కేంద్ర హెూంశాఖ మరో ట్వీట్లో పంచుకుంది. మాజీ అగ్నీ వీరులకు వయసు, శారీరక సామర్థ్య పరీక్షలో సడలింపులు ఉంటాయని, కానిస్టేబుల్ పోస్టులకు 10 శాతం రిజర్వేషన్ పొందుతారని సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ పేర్కొన్నారు. మరోవైపు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కూడా మాజీ అగ్నివీర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమైంది. వయస్సు, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్టలలో సడలింపులు పెంచుతున్నట్టు హెూం శాఖ ప్రకటనలో పేర్కొంది. భద్రతా బలగాల బలోపేతానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని డైరెక్టర్ జనరల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక సశస్త్ర సీమాబల్లో (ఎస్ఎస్బీ) కూడా కోటా లభించనుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

కాగా సాయుధ బలగాల్లో నియామకం కోసం జూన్ 2022లో కేంద్ర ప్రభుత్వం 'అగ్నిపత్ రిక్రూట్మెంట్ స్కీమ్'ను ప్రకటించింది. 17 నుంచి 21 ఏళ్ల మధ్య వయసున్న యువకులను మాత్రమే ఎంపిక చేస్తారు. నాలుగేళ్ల సేవకు ఉద్దేశించి ఎంపిక చేస్తారు. అయితే వీరిలో 25 శాతం మందిని మాత్రమే ఈ వ్యవస్థలో కొనసాగనిస్తారు. మిగతా 75 శాతం మందిని ప్యాకేజీతో పదవీ విరమణ చేయిస్తారు. అయితే నాలుగేళ్ల పదవీకాలం తర్వాత అగ్నివీరుల భవిష్యత్ ఏంటని విపక్ష పార్టీలు ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే.

# వాతావరణ మార్పులు- యువత బాధ్యత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాతావరణము లో మార్పుల వలన మనం ఏమి నష్టపోతున్నాం దానికి యువత ఏమి చేయాలి అనే అంశంపై స్థానిక సమత కళాశాల మరియు వ్యూస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం.వి.వి మురళీమోహన్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ మార్పులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని అప్పట్లో శీతాకాలం ,వర్షాకాలం, ఎండాకాలం అనే కాలాలు ఉండేవని ఇప్పుడు అన్ని కాలాలు ఒకేలా ఉన్నాయని దానికి బాధ్యులను మనమే అని యువతకు గుర్తు చేశారు. అనంతరం శ్రీ.వివేక్ (S.R.U GVMC) మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం మరియు ప్లాస్టిక్ వాడకం వలన మనం వాతావరణంలో మార్పులు వచ్చాయని ఈ రేడియేషన్ వల్ల ఓజోన్ పొర దెబ్బతిని పెను వాతావరణ మార్పులు సంభవించా యని తెలియజేశారు. తర్వాత పర్యావరణ స్థిరత్వం ట్రైనర్ హేమలత గారు మాట్లాడుతూ సిగరెట్ తాగడం వలన తాగేవారికి కాకుండా వాతావరణంలో కూడా చాలా హాని కలుగుతుందని ఈ సిగరెట్ల తయారు కోసం చాలా అడవులను నరికేస్తున్నారని దీనివల్ల మనకి సకాలంలో వర్షాలు లేక వాతావరణంలో సమస్యలు వస్తున్నాయని తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ.సీలు, ద్విచక్ర వాహనాలు ఎక్కువగా వాడడం వల్ల కూడా వాతావరణంలో మార్పు సంభవిస్తు న్నాయని వీలైనంతవరకు సైకిల్ తొక్కడం వలన నడక వలన మరియు బజారుకు వెళ్ళేటప్పుడు నార సంచెను తీసుకొని పోయినచో ప్లాస్టిక్ వినియోగం మరియు పొల్యూషన్ తగ్గించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర, ఈకో వైజాగ్ మెంబెర్ జె.వి. రత్నం మరియు ఎన్.ఎస్.ఎస్ పి.ఓ డాక్టర్ బి రాజేష్ కుమార్, జి. రామకృష్ణ, ఏ.వి కోటేశ్వరరావు మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వస్త్ర సంచుల వినియోగం పర్యావరణహితం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు వస్త్ర సంచుల వినియోగం చాలా అవసరమని, కోరమండల్ ఫెర్టిలైజర్స్ విశాఖ నగరంలో చేస్తున్న సామాజిక సేవ స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. జులై 23 మంగళవారం కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ నగర ప్రజలకు ఉచితంగా అందించేందుకు గానూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024-ఎకో వైజాగ్ పేరున తయారు చేయించిన 30 వేల వస్త్ర సంచులను కమిషనర్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎం. జ్ఞాన సుందరం ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా జీవీఎంసీ నూతన కమిషనర్ కు పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. నగర పర్యావరణ పరిరక్షణకై ప్రజల అవగాహన కొరకు జీవీఎంసీ సౌజన్యంతో కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ సామాజిక బాధ్యతతో పలు కార్యక్రమాలు ఎల్లప్పుడు చేపట్టడం జరుగుతుందని, ఆ దిశగా విశాఖ నగర ప్రజలకు అవగాహనపరమైన సందేశాలతో ఇప్పుడు 30 వేల వస్త్ర సంచులను ఉచితంగా అందిస్తున్నామని అందులో 15 వేల వస్త్ర సంచులు జీవీఎంసీకి అందించగా మిగిలిన 15 వేల వస్త్ర సంచులు కోరమండల్ ప్రతినిధులు మార్కెట్లో ,నివాసిత ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అందిస్తామని కమిషనర్ కు వైస్ ప్రెసిడెంట్ తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిరక్షణకు, పరిశుభ్రతకు, నగరాభివృద్ధికి ప్రజలను చైతన్య పరుస్తూ వారి అవగాహన కొరకు కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత ఎంతో దోహదపడుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో విశాఖ నగరం దేశంలో నే ప్రథమ స్థానం సాధన దిశగా జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని, విశాఖను పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజా సహకారమే ముఖ్య భూమికని అన్నారు. విశాఖ నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి చెబుతూ పర్యావరణహితమైన వస్తువులే వినియోగించే దిశగా ప్రజలను అవగాహన పరుస్తూ కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ 30 వేల వస్త్ర సంచులను నగర ప్రజలకు ఉచితంగా అందిస్తున్నందుకు ఆ కంపెనీ ప్రతినిధులకు కమిషనర్ అభినందనలు తెలుపుతూ .., ఇతర సంస్థలకు, కంపెనీలకు స్ఫూర్తిదాయకమని వారిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ మాన్యూఫ్యాక్చరింగ్ హెడ్ ఆర్.శ్రీనివాసరావు, సి ఎస్ ఆర్ డిప్యూటీ మేనేజర్ ఎస్. వి.రమణ, సీనియర్ మేనేజర్ (హెచ్. ఆర్) కె .శ్రీకాంత్, పి.ఆర్ కన్సల్టెంట్ యు.ఎస్. శర్మ పాల్గొన్నారు.

# జిల్లా దివ్యాంగుల కోసం కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం (డి.డి.ఆర్.సి), చైర్మన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆద్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం (డి.డి.ఆర్.సి) ప్రగతి పై జిల్లా మానేజ్ మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం, నిర్వహణ సంస్థ అయిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, కాకినాడ సంస్థ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి.రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ కె.నారాయణ రెడ్డి, జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం కార్యక్రమాలు గూర్చి 2023-2024 వార్షిక ప్రగతిని కమిటీ సభ్యులకు వివరించారు.

సహాయ సంచాలకులు, జిల్లా విభిన్న ప్రతిబావంతుల, వయోవృద్దుల మరియు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ, కాకినాడ జిల్లా పి నారాయణమూర్తి జిల్లాలో నిర్వహిసతున్నటువంటి దివ్యాంగుల శిబిరాలకు డి.డి.ఆర్.సి సిబ్బంది అందరూ పాల్గొని దివ్యాంగులకు అవసరమైనటువంటి కృత్రిమ పరికరాలను పొందుటకు మరియు వాటి నిర్వహణ పట్ల, వికలత్వ నివారణ పట్ల, దివ్యాంగులకు ఉన్నటువంటి సదుపాయాలు పట్ల అవగాహన కార్యక్రమాలను మండల స్తాయిలో ప్రభుత్వ అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుంది అని తెలియచేసారు.

జాతీయ శారీరక వైకల్య నిర్వహణ సంస్థ వారు గత క్యాంపులో గుర్తించిన దివ్యాంగులకు 2024 ఆగష్టు 8 వ తేదీన బ్యాట్రీ మూడు చక్రాల సైకిళ్ళు, మరియు వీల్ చైర్సను జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం, నిర్వహణ సంస్థ అయిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, కాకినాడ సంస్థ ప్రాంగణములో బహుకరించడము జరుగుతుందని ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ఎస్. పి.రెడ్డి జిల్లా కలెక్టర్ కి వివరించారు.

2024 ఆగస్టు 2 నుంచి 9 వ తేది వరకు భారత ప్రభుత్వ సంస్థ అలెమ్ కో వారు కాకినాడ జిల్లాలో నిర్వహించే దివ్యాంగుల కృత్రిమ పరికరాల ప్రత్యేక శిభిరాలకు డి.డి.ఆర్.సి సిబ్బంది కూడా పాల్గొని జిల్లాలో ఉన్న అర్హులైన, అవసరమైన దివ్యాంగులందరికి కృత్రిమ పరికరాలు పొందటానికి సహాకరించాలని అదేవిధముగా జిల్లా లోని దివ్యాంగులందరూ ఈ సద అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదే విధముగా వికలత్వము, నివారణ పట్ల అవగాహన కార్యక్రామాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గవర్నమేంట్ జనరల్ ఆసుపత్రి, కాకినాడ, సాంఘిక సంక్షేమ శాఖల సన్వయంతో నిర్వహించాలని దానికి అవసరమైన ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని ఆయన సూచిం చారు. అదేవిధముగా జిల్లా స్థాయిలో ప్రభుత్వము తరుపున దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి సీఎస్ఆర్ నిధులతో అవసరమైన వనరులను సమకూర్చు కోవాలని తెలియచేసారు. అనంతరము జిల్లా అధికారులను వారి సలహాలు, సూచనలను అడిగి వాటిని రాబోయే ప్రణాళికలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలకు దివ్యాంగుల హక్కులపై, పథకాలపై, సరైన అవగాహన కల్పించి ప్రతిఒక్కరిని భాగస్వామ్యము చెయ్యాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ కె.శ్రీరమణి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీవీ రమణమూర్తి, కాకినాడ జిల్లా పునా రావాస కార్యక్రమము యొక్క జిల్లా మానేజ్ మెంట్ కమిటీ సబ్యులు, ఇతర అధికారులు, జిల్లా దివ్యాంగుల పునరా వాస కేంద్రం సిబ్బ0ది పాల్గొన్నారు.

# బక్కన్న పాలెం హుద్ హుద్ గృహాల లబ్దిదారులు అవస్థలు అధికారులకు పట్టవా?

## రెండవ రోజు నిరసనలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మా ఇళ్ళుల్లో ,నీరు,మరియు కరెంట్ సదుపాయాలు లేక చాల అవస్థలు పడుతున్న బక్కన్న పాలెం హుద్ హుద్ గృహాల లబ్ధి దారులు. జీవీఎంసీ జోన్ టు మధురవాడ వద్ద గల గత రెండుసం॥రాల నుంచి బక్కన్న పాలెం హుద్ హుదు ఇల్లుల లబ్ధి దారులు కాలనీలో నివస్తున్నాము నీరు మరియు కరెంట్ సదుపాయాలు లేక పలు విధములుగా పిల్లలు, వృద్దులతో నానా ఇబ్బందులు పడుతున్నారు మరియు ఇక్కడ లేవుట్ లో చాల ఇబ్బందింగా దోమలు,పాములు ,ఇళు ళ్లచుట్టు తుప్పలు , ఇవి అన్ని కుడ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తాగు నీరు మరియు కరెంట్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడల రమణ , కె.చిన్నా, బోగెష్, మరియులబ్ధి దారులు పాల్గొన్నారు.

# వేలం ప్లాట్‌ఫారమ్‌లలో నమోదిత సాగుదారులచే ఉత్పత్తి చేయబడిన అధిక ఎఫ్‌సీవీ పొగాకు అమ్మకాలకు అనుమతి

**విజయవాడ, (పీఐబీ):** వాణిజ్య & పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, 2023-24 పంట సీజన్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నమోదిత సాగుదారులు ఆంధ్రప్రదేశ్‌లోని వేలం ప్లాట్‌ఫారమ్‌లలో సాధారణంగా వర్తించే సేవా ఛార్జీలతో ఉత్పత్తి చేసిన అదనపు ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకును పొగాకుని బోర్డు వేలం ప్లాట్‌ఫారమ్‌లలో అదనపు సేవారుసుములను మాఫీ చేయడం ద్వారా విక్రయించడానికి ఆమోదించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నేల ప్రాంతాలలో 15028.09 హెక్టార్ల విస్తీర్ణంలో జరిగిన పంట నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని అదనపు సర్వీస్ ఛార్జీలు లేకుండా రైతులకు ఊరట కలిగించాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. 2023 డిసెంబరు 3 నుండి 5 మధ్య కాలంలో కురిసిన "మైచాంగ్" తుఫాను వర్షాల కారణంగా రైతులు ప్రధాన పొలంలో రీప్లాంటేషన్/ఖాళీని పూరించడానికి అదనపు ఖర్చు పెట్టడం వల్ల అప్పట్లో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో, ఈ పంట సీజన్‌లో, 43125 మంది రైతులు 97127.07 హెక్టార్ల విస్తీర్ణంలో ఎఫ్‌సీవీ పొగాకును సాగు చేసి 205.5 మిలియన్ కేజీల పంటను ఉత్పత్తి చేశారు.

2023-24 పంట సీజన్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని వేలం ప్లాట్‌ఫారమ్‌లలో నమోదిత సాగుదారులు ఉత్పత్తి చేసిన అదనపు ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు అమ్మకంపై జీరో పెనాల్టీ అమలు చేయాలని తీసుకున్న ఈ నిర్ణయం తుఫాను వర్షాల వల్ల జరిగిన నష్టం నుంచి ఎంతో కొంత ఆంధ్రప్రదేశ్ రైతులు కోలుకునేందుకు చాలా ఉపయోగపడుతుంది. ఈ పరిగణన ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ప్రకృతి వైపరీత్యాల కారణంగా వారి ఆర్థిక దుస్థితిని అధిగమించడానికి మరియు సాగుదారులు వారి జీవనోపాధిని కొనసాగించడానికి గొప్పగా సహాయపడుతుంది.

# వీఎంఆర్‌డీఏ సాంకేతిక విభాగపు సమీక్ష నిర్వహించిన మెట్రోపాలిటన్ కమిషనర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో సాంకేతిక విభాగపు సమీక్ష నిర్వహించిన మెట్రోపాలిటన్ కమిషనర్ ఎస్ఆర్ఐ కె.ఎస్. విశ్వనాథన్, ఐఏఎస్ ప్రాధాన్యత క్రమంలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం పనులను చేపట్టాలని, పెండింగ్ ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసే విధముగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఉద్యోగభవన్ లోని అన్నిఅంతస్తులు తిరిగి భవన స్థితిగతులను క్షుణ్ణంగా అడిగితెలుసుకున్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.